నవతెలంగాణ
1
వరంగల్
శుక్రవారం జనవరి 31, 2025



డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

ఆర్గనైజేషన్, హెూంగార్డ్స్ అడిషనల్ డీజీపీ స్వాతి లాక్రా

నవతెలంగాణ-వరంగల్

డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆర్గనైజేషన్, హెూంగార్డ్స్ అడిషినల్ డీజీపీ అధికారులకు సూచిం చారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ తనిఖీకై గురువారం పోలీస్ అతిథి గహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీకి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనీఖీలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషినల్ డీజీపీ ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగం పనీతీరును,శాంతి భద్రత నియంత్రయణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అడిషినల్ డీజీపీ వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ డీజీపీ మాట్లాడుతూ మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రధాన్యత ఇవ్వాల్సి వుంటుందని. మహిళ రక్షణకై ఏర్పాటయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితం వ్యహహరించాల్సి వుంటుందని, బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తుపదార్థాలు , సైబర్ నేరాలు, ర్యాగింగ్‌లపై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాల్లో సేఫ్టీ వుమెన్, యాంటీ డ్రగ్స్, స్టేఫ్టీ ట్రాఫిక్, యాంటీ ర్యాగింగ్ క్లబ్స్‌ను ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, వీటిపై పోలీస్ జాగతి కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలాసంస్కృతి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలకోసం నిరంతరం తనీఖీలు కోనసాగించాలని అడిషినల్ డీజీపీ తెలిపారు. అనంతరం కమినరేట్ కార్యాలయములోని డాగ్ స్కాడ్, ఆర్మ్డ్ రిజర్వ్‌లోని ఆయుధగారంతో పాటు నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమములో డీసీపీ లు షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్రనాయక్, ఏఎస్పీలు చేతన్,మనాన్‌భట్, అదనపు డీసీపీ రవి, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.



గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు సహకరించాలి

లివరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ సేకరణపై రైతుల ఎలాంటి అపోహలు చెందవద్దని, మెరుగైన పరి హారం అందించే విధంగా కషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ఎక్స్‌ప్రెస్ హైవే ఏర్పాట్లు భూ సేకరణకై పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామ, సంగెం మండలం చింతలపల్లి మండలాలకు చెందిన రైతులతో చర్చించారు.ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు.గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు తమ భూములను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, తహసిల్దార్లు వెంక టస్వామి, రాజు కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ పాలనలో ప్రజాభివృద్ధి

ప్రజలను మోసం చేసిన రేవంత్ సర్కార్

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-వర్ధన్నపేట

బీఆర్ఎస్ పాలనలో కెసిఆర్ నాయకత్వంలోనే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కళ్యాణలక్ష్మితో పాటు అనేక సంక్షేమ పథకాలు అందయని, కాంగ్రెస్ రేవంత్ సర్కార్ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ఎంఎంఆర్ గార్డెన్‌లో వర్ధన్నపేట మున్సిపాలిటీ పాలక మండలి సభ్యుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్‌లను ఆయన సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ రేవంత్ సర్కార్ ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిందని, సంవత్సరం దాటినా ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే సంక్షేమ పథకాలలో నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని, నమ్మి ఓటేసినందుకు బాధపడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కార్యకర్తలను తరిమికొట్టే రోజులు వస్తాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరుత్సాహపడకుండా ధైర్యంగా ఉండాలన్నారు కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుళ్ళ కుమార స్వామి మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మండల జిల్లా నాయకులు స్థానిక మున్సిపల్ డివిజన్ ఇన్చార్జీలు మాజీ కౌన్సిలర్‌లు, పలు గ్రామాల మాజీ సర్పంచ్, ఎంపీటీసీ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కొండ మురళిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ దంపతుల ఆధ్వర్యంలో గురువారం డివిజన్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి కలిసి బాలయేసు ఆలయ నిర్మాణ శంకుస్థాపనకు రావాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఖిలా వరంగల్ పడమర కోటలోని రోమన్ క్యాథలిక్ చర్చి నూతన బాలయేసు మందిర నిర్మాణానికి భూమిపూజ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని ఆహ్వానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య నాయకులు వీరన్న, చందర్, రఘు, ప్రభాకర్, నరేష్, రాజమల్లు, పాస్టర్ ప్రభాకర్, రోమన్ క్యాథలిక్ చర్చి కమిటీ అధ్యక్షుడు ధనరాజ్, మస్తాన్, సుజాత తదితరులున్నారు.

అనుమతులు లేకుండా మట్టి తరలింపు

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని దౌలత్‌నగర్ శివారు నుంచి పర్వతగిరి మండల కేంద్రంతో పాటు...చుట్టు పక్క గ్రామాలకు ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్‌లలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. మట్టి దందా వ్యాపారి నిత్యం టిప్పర్లలో మట్టిని తరలిస్తుండగా... డ్రైవర్లు స్పీడుగా వెళ్లడంతో స్థానిక ఎస్సీ కాలనీ వద్ద ప్రమాదాలు జరిగే వీలుందని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా రాత్రి పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. దౌలత్‌నగర్ నుండి అంగడి రోడ్ బైపాస్ నుండి వయా అల్లూరి సీతారామరాజు విగ్రహం మీదుగా ఎవరికి దొరకకుండా మట్టిని తరలిస్తున్నారు. వెంటనే మట్టిని తరలించే వాహనాలను సీజ్ చేసి, ఆ వ్యక్తులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముమ్మరం

ముందంజలో 'అలుగుబెల్లి'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్, నల్గొండ, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఈ నియోజకవర్గంలో హడావుడి ప్రారంభమైంది. ఫిబ్రవరి 3వ తేదీ నుండి నామినేషన్ల దాఖలు ప్రారంభం కానుంది. 10వ తేదీ నామినేషన్లు వేయడానికి తుది గడువు. ఫిబ్రవరి 27వ తేదీన ఎన్నికలు నిర్వహించి, మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేయనున్నారు. బిజెపి సైతం ఈ నియోజక వర్గంలో అభ్యర్థిగా పులి సరోత్తంరెడ్డిని ప్రకటించింది. బిఆర్ఎస్ నేత, 'కుడా' మాజీ ఛైర్మెన్ సుందర్‌రాజ్ యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. బిఆర్ఎస్ ఇప్పటి వరకు మద్దతు ఎవరికనే విషయం ప్రకటించకపోవడం గమనార్హం. టిఎస్‌యుటిఎఫ్ ఇప్పటికే ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పేరును ప్రకటించడంతో షెడ్యూల్ విడుదల కాక ముందు నుండే టిఎస్‌యుటిఎఫ్ నేతలు, ఇతర సంఘాలను కలుపుకుని ప్రచారం చేయడం ముమ్మరం చేశారు. టిఎస్‌యుటిఎఫ్‌కు ఈ ఎన్నికల్లో టిపిటిఎఫ్ మద్దతు ప్రకటించింది. ప్రస్తుతం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రచారంలో అందరి కంటే ముందంజలో వున్నారు. ఎమ్మెల్సీగా మార్చి 29వ తేదీ వరకు ఆయన కొనసాగనున్నారు. ఎమ్మెల్సీగా కౌన్సిల్‌లో తాను ఉపాధ్యాయ, ఉద్యోగ తదితర సమస్యలపై పోరాడిన తీరును క్షేత్రస్థాయిలో వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పలు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు 'అలుగుబెల్లి'కి మద్దతు ప్రకటించాయి. ఇదిలావుంటే జిల్లాలో టిఎస్‌యుటిఎఫ్ ఓటరు నమోదు ప్రక్రియ నుండి క్షేత్రస్థాయిలో పటిష్టంగా పనిచేసింది. వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వామపక్ష భావజాలం బలంగా వుండడం, ఉపాధ్యాయ, అధ్యాపక వర్గాల్లో వామపక్ష, అభ్యుదయ భావజాలం అధికంగా వుండడం 'అలుగుబెల్లి'కి కలిసొచ్చే అంశం. ప్రస్తుత ఎమ్మెల్సీగా నియోజకవర్గవ్యాప్తంగా అన్ని సమస్యలపై స్పందించడమే కాకుండా పలు సందర్భాల్లో ప్రభుత్వాన్ని పూర్తిస్థాయిలో ఎండగట్టడం కూడా నర్సిరెడ్డికి కలిసొస్తుందని ఉపాధ్యాయవర్గాల్లో ప్రచారంలో వుంది. పాఠశాలలు, కాలేజీలలో మౌళిక వసతుల కల్పనకు తీవ్రంగా కృషి చేశారు. పాఠశాలలు, కాలేజీలు, ఎయిడెడ్ పాఠశాలలను సైతం సందర్శించి సమస్యలను స్వయంగా అధ్యయనం చేసి పరిష్కారానికి కృషి చేశారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ చేసిన నర్సిరెడ్డికి విద్యా రంగ సమస్యలపై సమగ్ర అవగాహన వుండడంతో ఎమ్మెల్సీగా మండలిలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా కృషి చేశారు.

వరంగల్ నుండే అభ్యర్థులధికం..

వరంగల్ నుండే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కువ మంది అభ్యర్థులు రంగంలోకి దిగుతున్నారు. పిఆర్‌టియు అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి సుందర్‌రాజ్ యాదవ్, బిజెపి అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి తదితరులు వరంగల్ జిల్లావాసులే కావడం గమనార్హం. గతంలో పిఆర్‌టియు నుండి పోటీ చేసి ఒకసారి ఎమ్మెల్సీగా గెలిచి, గత ఎన్నికల్లో ఓటమిచెందిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

బీఆర్ఎస్ వైఖరిపై అయోమయం..

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ వైఖరేమిటన్నది స్పష్టం కాలేదు. బిఆర్ఎస్‌కు చెందిన 'కుడా' మాజీ ఛైర్మెన్ సుందర్‌రాజ్ యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించుకున్నారు. పార్టీ మద్దతుపై స్పష్టత లేదు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను రంగంలోకి దించినా ఓటమి చవిచూసిన సందర్భాలున్నాయి. ఈసారి మండలి ఎన్నికల్లో బిఆర్ఎస్ పోటీకి అభ్యర్థులను నేరుగా రంగంలోకి దించుతుందా..? లేక చివరి నిమిషంలో స్వతంత్ర అభ్యర్థులకు మద్దతిస్తుందా ? అనే విషయం తేలాల్సి వుంది. వరంగల్, నల్గొండ, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో బిఆర్ఎస్ చివరి నిమిషంలో సుందర్‌రాజ్ యాదవ్‌కు మద్దతు ప్రకటించే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏదేమైనా నేరుగా అభ్యర్థిని దించే అవకాశాలు లేవని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది.

రైల్వే డిఆర్ఎమ్‌ను కలిసిన ఎంపి, ఎమ్మెల్యే

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



కాజీపేట బస్టాండ్ నిర్మాణానికి రైల్వే భూమిని కేటాయించాలని దక్షిణ మధ్య రైల్వే డిఆర్ఎం భరతేశ్ కుమార్‌ను కలిసి వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. గురువారం సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో డిఆర్ఎంను కలిశారు. కాజీపేటలో నూతన బస్టాండ్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. కాజీపేట రైల్వే జంక్షన్ ఆవరణలో నూతన బస్టాండ్ ఏర్పాటుకు అధికారులతో కలిసి ఇటీవల స్థల పరిశీలన చేసినట్లు ఎంపి, ఎమ్మెల్యే తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో ఖాళీగా వున్న 1 ఎకరం రైల్వే భూమిని టిఎస్‌ఆర్టీసి బస్టాండ్ నిర్మాణానికి కేటాయించాలని కోరారు. కాజీపేట రైల్వే జంక్షన్ నుండి నిత్యం వేలాది మంది ప్రయాణీకులు ఇక్కడి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి బస్టాండ్ అవసరముందన్నారు. ఇటీవల ఎడిఆర్ఎం, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఆర్టీసి రీజనల్ మేనేజర్ విజయభానుతో కలిసి కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే భూమిని బస్టాండ్ నిర్మాణానికి అనుకూలంగా వుందని గుర్తించడం జరిగిందని వివరించారు. బస్టాండ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా వుందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కాజీపేట బస్టాండ్ నిర్మించాలని కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో వున్న ఎకరా రైల్వే భూమిని ఆర్టీసికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ భరతేశ్‌కుమార్ సానుకూలంగా స్పందిస్తూ రైల్వే బోర్డుకు ప్రతిపాదనలను పంపనున్నట్లు తెలిపారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపి, ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, అంకూస్ తదితరులున్నారు.

నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



భవన నిర్మాణ దారులు నిర్దేశిత నిబంధనలు పాటిస్తేనే అనుమతుల మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. గురువారం నగర పరిధి లోని పలు ప్రాం తాల్లో లే అవుట్ ల ఏర్పాటు బిల్డింగ్ నిర్మాణ అనుమతులకై పలువురు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో వాటికి అనుమతుల మంజూరు కోసం కమిషనర్ గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా లే ఔట్ అనుమతుల జారీ కోసం అమ్మవారిపేట మడికొండ ప్రాంతాల్లో భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం వడ్డేపల్లి ప్రాంతంలో కమిషనర్ పర్యటించి కొలతలు వేసి సమాచారాన్ని ధృవీకరించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో నిర్మాణాలు చేపట్టే వారు ఖచ్చితంగా చట్టంలో పేర్కొన్న నిబంధనలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఎర్షాద్ , రజిత తదితరులు పాల్గొన్నారు.

విలీనం..అయోమయం..!

రాజుపేట ఏజన్సీ గ్రామానికి ఊరట..
ముగ్ధంపురం గ్రామంపై అస్పష్టత
నేడు అభ్యంతరాలు స్వీకరణ..
30 వార్డులతో నర్సంపేట మున్సిపాలిటీ విస్తరణ
ఫిబ్రవరి 6 నాటికి రికార్డుల స్వాధీనానికై సీడీఎంఏ ఉత్తర్వులు జారీ
ఎన్నికల ప్రక్రియకు సిద్ధం చేయాలని
రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్వర్వులు జారీ..



నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం గ్రామాల జాబితా నుంచి రాజుపేట ఏజన్సీ గ్రామానికి ఊరట దొరికింది. సీడీఎంఏ ఉత్తర్వులు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్‌లో విలీన గ్రామాలపై స్పష్టత లేకుండా పోయింది. ముగ్ధంపురం గ్రామ పంచాయతీ విలీనంపై స్పష్టత లేకపోవడంతో అయోమయం నెలకొన్నది. ఈ నెల 27న కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిస్ట్రేషన్ టీకే.శ్రీదేవి 7 గ్రామాలు మాత్రమే విలీనమైనట్లు ఉత్తర్వులు జారీ చేయగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జారీ చేసిన నోటిఫికేషన్‌లో మాత్రం 8 గ్రామాలు విలీనమైనట్లు పేర్కొన్నారు. ఈ రెండు వేర్వేరు ఉత్తర్వులతో గ్రామస్తులనే కాదు అధికారులను కూడా అయోమయంలో నెట్టేసింది. తాజాగా నర్సంపేట మున్సిపాలిటీ ప్రస్తుత 24 వార్డుల నుంచి 30 వార్డులకు విస్తరణకు సీడీఎంఏ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6 నాటికి విలీన గ్రామాల రికార్డులను స్వాధీనం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

రాజుపేట ఏజన్సీ గ్రామానికి ఊరట..

1/70 చట్ట పరిధిలోని రాజుపేట ఏజన్సీ గ్రామం విలీనానికి సాంకేతిక అడ్డంకులు ఎదురు కాగా గ్రామస్తులకు ఊరట లభించింది. రాష్ట్రంలోని 86 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం అయినట్లు ప్రభుత్వం చివరి గెజిట్ పబ్లికేషన్‌కు ఆమోదం తెలిపింది. ఈ మేరకు పలు జీపీలను విలీన జాబితాలో నుంచి మినహాంచగా మిగతా గ్రామ పంచాయతీలలో ఎన్నికల ప్రక్రియకు సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా మున్సిపాలిటీలలో గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ ప్రభుత్వం ఈ నెల 4న గెజిట్ పబ్లికేషన్ విడుదల చేసింది. ఇందులో రాజుపేట ఏజన్సీ గ్రామాన్ని నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిని అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ గ్రామానికి చెందిన గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అభిష్టానుసారానికి భిన్నంగా 1/70 చట్టానికి విరుద్ధంగా ఏజన్సీ గ్రామాన్ని విలీనం చేయడం అన్యాయమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. దీంతో పాటు రాష్ట్రంలోని పాల్వంచ మున్సిపాలిటీలో పలు ఏజన్సీ గ్రామాలను విలీనం చేయగా తీవ్ర స్థాయి అభ్యంతరాలు, పోరాటాలు సాగాయి. దీనిపై ప్రభుత్వం చట్టం ప్రకారం ఏజన్సీ గ్రామాలను విలీనం సాధ్యసాధ్యాలను పరిశీలించి సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కాకుండా నిలిపివేసినట్లు తెల్సింది. నర్సంపేట మున్సిపాలిటీలో రాజుపేట గ్రామ విలీనం నిలిచిపోవడంతో ఇక్కడి గ్రామస్తులు హర్షం వెలుబుచ్చారు.

ముగ్ధంపురం గ్రామ విలీనంపై అడ్డంకులు..!

మహేశ్వరం, రాములునాయక్ తండా, రాజపల్లె, ముగ్ధంపురం, మాధన్నపేట, నాగుర్లపల్లె, పర్శనాయక్ తండా, మత్తోజిపేట గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం అయినట్లు ఖరారు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇప్పటి వరకు పాత ముగ్ధంపురం రెవిన్యూ పరిధిలోనే ముగ్ధంపురం గ్రామం కొనసాగుతుంది. పాత ముగ్ధంపురం రెవిన్యూ నుంచి ముగ్ధంపురం గ్రామాన్ని విభజన చేసినప్పటికీ ఆచరణలో అమలు కాలేదు. ఈ కారణాలతో ముగ్ధంపురం గ్రామం మున్సిపాలిటీలో విలీనానికి సాంకేతికంగా అడ్డంకుగా మారిందని తెల్సుతుంది. రెండు శాఖల అధికారులు కూడా విలీనంపై స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. ఇదిలా ఉండగా విలీన గ్రామాలపై నేడు ఉదయం 11 గంటల లోపు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు ప్రకటించారు. కాగా మున్సిపాలిటీలో విలీన ప్రక్రియ ప్రారంభం నుంచి చట్టానికి విరుద్ధంగా నిబంధనలను తుంగలో తొక్కి చేస్తున్నారనే విమర్శలు వెలువడుతున్నాయి. గ్రామ సభల ఆమోదం, భౌగోళిక స్వరూపం పరిగణంలోకి తీసుకోకుండానే విలీన ప్రక్రియ చేయడం వల్లనే భిన్నమైన ఉత్తర్వులు జారీ అవుతూ అయోమయానికి గురిచేస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



420 రోజుల్లో 420 మంది రైతుల ఆత్మహత్య

- మతుల కుటుంబాల పరామర్శకు పోలీసుల నిరాకరణ

- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

నవతెలంగాణ-సంగెం

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దాదాపు 400 20 రోజులు కాగా సుమారు 420 మందికి పైగా రైతు ఆత్మహత్యలు జరిగాయని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు ఆత్మహత్యలు జరగకూడదని, రైతులకు భరోసా కల్పించాలనే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. మండలంలోని పల్లారుగూడ గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు బానోతు తిరుపతి కుటుంబాన్ని నేడు కమిటీ సభ్యులు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పరామర్శించే కార్యక్రమం ఉండే, కానీ ఈ పర్యటన జరిగితే మండలంలో కాంగ్రెస్ కనుమరుగు అవుతుందని బయపడి పొలిసు అధికారులపై ఒత్తిడి తెచ్చి పర్యటనకు ఎన్నికలకోడ్ అనే సాకుతో అనుమతి నిరాకరించారని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక,బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆధరణ చూసి కాంగ్రెస్‌కు భయం పట్టుకుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని, దేశంలోనే ఎక్కడా లేనివిధంగా రైతు సంక్షేమానికి కృషి చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420దొంగ హామీలు, చేస్తున్న మోసాలు ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందంగౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, నియోజకవర్గ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి, సొసైటీ ఛైర్మన్ వేల్పుల కుమారస్వామి, నాయకులు గుండేటి బాబు,దిలీప్ రావు, కక్కెర్ల కుమారస్వామి, పూజారి గోవర్ధన్, గన్ను సంపత్, బుక్క మల్లయ్య, నరసింహస్వామి, బొమ్మ యుగేందర్, బాలకృష్ణ, కొనుకటి మొగిలి, మెరుగు వీరేశం, మైముద్దీన్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి జోరుగా విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి లో గల శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివధి పునర్నిర్మాణం లో భాగంగా శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివద్ధి కమిటీ కి గో కి చెందిన నాంపల్లి ఉప్పలయ్య-కాళమ్మ వారి కుమారుడు,కోడలు అశోక్-విజయ (మాజీ సర్పంచ్) ఆలయ పునర్నిర్మాణానికి గణపతి దేవుడి విగ్రహం ధాత,గుడి నిర్మించారు.ఇందు కోసం రూ.లు 150000/- లక్ష యాభై వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అదే గ్రామానికి చెందిన చౌటపల్లి సొసైటీ ఛైర్మన్ గొర్రె దేవేందర్ - లక్ష్మీ దంపతులు రూ.లు 100116 లు అలాగే అదే గ్రామానికి చెందిన గుండా కార్తీక్ జోడే నాగుల,నాగేంద్ర స్వామి విగ్రహాలు మరియు గద్దె నిర్మాణం కోసం రూ.లు 25,116 లు విరాళంగా గురువారం ఆలయ ఛైర్మన్ బెల్లం రాధిక రాజు లకు అందజేశారు.

బీసీ రాజకీయ యుద్ధ వీరికి తరలిరావాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

ఫిబ్రవరి 2వ తేదీన వరంగల్ జిల్లా ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రాంగణం, ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బీసీ రాజకీయ యుద్ధభేరికి బీసి కులస్తులందరూ తరలిరావాలని నల్లబెల్లి ముదిరాజ్ సంఘం నాయకులు గురువారం అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో హలో ముదిరాజ్ చలో వరంగల్ గోడ పత్రికను ఆవిష్కరించి బీసీలు రాజకీయ యుద్ధభేరికి తరలివచ్చి మన రిజర్వేషన్లు మనం కాపాడుకోవాలని జనాభా ప్రాతిపదికన రాజకీయ పార్టీలలో సముచిత స్థానం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ
శుక్రవారం | జనవరి 31, 2025 | www.navatelangana.com

శ్రీకాంత్‌కు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పరామర్శ




నవతెలంగాణ-శాయంపేట

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ తండ్రి మృతి చెందడంతో గురువారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి గురువారం మండలంలోని పెద్దకోడెపాకలో భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీకాంత్, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.ఆయన వెంట సీపీఐ(ఎం) నాయకులు ఎం.చుక్కయ్య, గొడుగు వెంకట్, ఓరుగంటి సాంబయ్య, కారు ఉపేందర్ , వీరన్న తదితరులు ఉన్నారు.

కౌమార విద్యపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-ధామెర

కౌమార విద్యపై మండలంలోని ఓగ్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో లకావత్ రాజేష్‌కుమార్ అధ్యక్షతన వహించగా సర్వోదయ సంస్థ కోఆర్డినేటర్ ఇందిరా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు కౌమార దశలో వచ్చే శారీరక మార్పులు దాన్ని ఎలాఎదుర్కోవాలో అంశాల వారిగా విద్యార్థులకు తెలియ జేశారు. విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించిన సర్వోదయసంస్థ ప్రతినిధులకు మండల విద్యాశాఖ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌సమ్మయ్య, సర్వోదయసంస్థ ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొదుపే మన జీవితానికి మలుపు



నవతెలంగాణ-ఆత్మకూరు

పొదుపే మన జీవితానికి మలుపు అని సంఘ వ్యవస్థాపకులు నీల రవీందర్ పిలుపునిచ్చారు. చేయూత మహిళా పొదుపు సంఘం ద్వితీయ వార్షిక మహాసభ హౌజుబుజుర్గు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం సంఘ అధ్యక్షులు నీల రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం పాలకవర్గం కమిటీని ఎన్నుకున్నారు. నీల రవీందర్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సయ్యద్ మౌల, పాలకవర్గ సభ్యులుగా బొడిగె రాంబాబు, షేక్ హుస్సేన్, సయ్యద్ కరిం, సయ్యద్ మౌలా, సయ్యద్ యాకుబ్, గుండెబోయిన రాజు, నీలం కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఆత్మకూరుశాఖ మేనేజర్ హరిత, గ్రామపంచాయతీ కార్యదర్శి అరుణ, సంఘ పాలకవర్గం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణను కలిగి ఉండాలి



నవతెలంగాణ ఎన్జీవోస్ కాలనీ

ప్రతీ విద్యార్థి క్రమశిక్షణ కలిగి లక్ష్య సాధనే ధ్యేయంగా ముందుకుసాగాలని ఎస్ఐ రావెళ్ల రామారావు అన్నారు. కాజీపేట సోమిడి లోని తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాల వార్షిక దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు పెద్దలను తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. విద్యార్థుల అలవాట్లపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ అన్నిరంగాల్లో విద్యార్థులు అభివృద్ధి సాధించేలా ప్రపంచస్థాయి పౌరులుగా తీర్చిదిద్దేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పాడుతా తీయగా ఫేమ్ యాగప్రియాతో పాటల షో నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీచైతన్య, డాక్టర్ తాళ్ల వరుణ్ చైతన్య, ప్రిన్సిపాల్ అఫ్జలున్నీసా, మహేందర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్, డిఆర్.ప్రిన్సిపాల్స్ డాక్టర్ జె.వెంకటేశ్వరరావు, డాక్టర్ బేతి శ్రీనివాస్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరుగ్యారంటీలు వర్తింపచేయాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీలను అందరికీ వర్తింపచేయాలని కాంగ్రెస్ పార్టీ ధర్మసాగర్ మండల పార్టీ కో-ఆర్డినేటర్ కొత్తబండి బిక్షపతి అన్నారు. గురువారం ధర్మసాగర్ మండల్ యువ నాయకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్‌ను గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగాతెలిశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులకై చర్చించి ప్రభుత్వం చేపట్టిన గ్యారంటీల పథకాలపై అర్హులైన ప్రజలకి అందివ్వాలని కోరడం జరిగిందన్నారు.

అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి సింగపురం ఇందిరాను హైదరాబాద్‌లో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ కొత్తపల్లి బిక్షపతి, ధర్మసాగర్ మండల మాజీ యువనాయకులు బుల్లెట్ల వికాస్‌రెడ్డి, మాజీ ఓబీసీ అధ్యక్షులు గంటి రాజకుమార్, గోదల ప్రశాంత్, నారాయణ, గిరి, ప్రవీణ్ కలవడం జరిగినది.


కాంగ్రెస్‌కు మరింతగా సేవలు సేవలందించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు మరెన్నో సేవలు చేయాలని హసన్‌పర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు కోరారు. హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పోరెడ్డి మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుకు పుష్పగుచ్చం అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కేక్ కట్ చేయించి, మహేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ వైస్‌చైర్మన్ తంగేళ్ళపల్లి తిరుపతి, డైరెక్టర్ పల్లె దయాకర్, మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు రామంచ దయాకర్, కాంగ్రెస్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి, చిర్ర విజయ్‌కుమార్‌గౌడ్, సందరాజు సంతోష్ ,మంద రాజు, కూకట్ల రమేష్ యాదవ్, ఎం.రవి, రేణికుంట్ల అశోక్, కునూరు రంజిత్ గౌడ్, చిలువేరు రమేష్, నాగబెల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేద్దాం



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్షల డప్పుల పేరుతో జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేద్దామని కళాకారు డు మిట్టపల్లి సురేందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలుకై హైదరాబాద్ లో జరుగే వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన సభకు మద్దతుగా గురువారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పుట్టరవి, నాయకులు శివకుమార్,రాజేశ్వరరావు, పాపిశెట్టి శ్రీధర్, బీసీ జేఏసీ చైర్మన్ హనుమన్ల విద్యాసాగర్, బీసీ నాయకులు గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరిగౌడ్, హనుమకొండ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ జాతీయ ఉపాధ్యక్షులు పుల్ల శ్రీనివాస్,బొడ్డు దయాకర్‌మాదిగ, పుట్టబిక్షపతి, ఆరేపల్లి పవన్, రాజారపు బిక్షపతి, రేణిగుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, మేకల రమేష్ మాదిగ, సందెల రాజు, కోటపాక శ్రీకాంత్, బోడ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐటిలో పుస్తక ప్రదర్శన ప్రారంభం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్‌లో పుస్తక ప్రదర్శన 2025 నీ గురువారం ప్రారంభించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ సెంట్రల్ లైబ్రరీ ఆధ్వర్యంలో గురు , శుక్ర వారం లో ఆడిటోరియంలో రెండు రోజుల పుస్తక ప్రదర్శన - 2025 నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనను ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 17మంది ప్రముఖ ప్రచురణకర్తలు, సరఫరాదారులు, విక్రేతలు ఈ పుస్తక ప్రదర్శనలో పాల్గొంటున్నారు. ఇంజనీరింగ్, సైన్స్, టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, సామాజిక శాస్త్రాలు, హ్యూమానిటీస్ వంటి విభిన్న రంగాలకు చెందిన నూతన, తాజా ముద్రణల పుస్తకాలను ప్రదర్శిస్తున్నారు. లైబ్రరీ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్, ఎన్ఐటిడబ్ల్యూ లైబ్రేరియన్ ప్రొఫెసర్ వై. శ్రీనివాసరావులు మాట్లాడుతూ నూతనమైన ముద్రణలను అందుబాటులో ఉంచినందుకు విక్రేతలకు కతజ్ఞతలు తెలియజేశారు. డిప్యూటీ లైబ్రేరియన్ ఇరన్న ,ఎం. శెట్టార్, అసిస్టెంట్ లైబ్రేరియన్ శ్రీ జి. బాలకష్ణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాజీపేట మండల సమగ్రాభివృద్ధికై సీపీఐ(ఎం) పోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు ఎం. చుక్కయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట మండలాన్ని సమగ్రంగా అభివృద్ధికి సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు ఎం.చుక్కయ్య అన్నారు. కాజీపేట సిపిఎం మండల కమిటీ సమావేశం సంటి రవి అధ్యక్షతన కాజీపేట పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చుక్కయ్య మా ట్లాడుతూ కాజీపేట సెంటర్‌లో బస్టాండ్ నిర్మించాలని, కాజీపేటను రైల్వేను డివిజన్‌గా ప్రకటించి అభివృద్ధి చేస్తే నిరుద్యోగులకు ఉద్యో గాలు లభించి ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయన్నారు. అంతేకాకుండా మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని, మహిళలకు చిన్న పరిశ్రమల ద్వారా ఆదాయ మార్గాలు పెంచి, వారికి రుణాలు అందించాలని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులందరికీ బ్యాంకు లింకేజీ లేనటువంటి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాజీపేట రైల్వే బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలని, దర్గా రైల్వే బ్రిడ్జిని మధ్యలోనే ఆపివేశారని దానికి నిధులు విడుదల చేసి తక్షణమే పనులు ప్రారంభించాలని, దర్గాలో రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రారంభించాలని, కడిపికొండ బ్రిడ్జిని మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక స్మశాన వాటికల్లో ఎలక్ట్రిక్ మిషన్ ఏర్పాటు చేసి చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించి అభివృద్ధి చేయాలన్నారు. మండలంలోని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించాలని, మండలంలోని ప్రజలందరి అభివృద్ధి కొరకు ప్రభుత్వంపై రాబోవుకాలంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, వందల కమిటీ సభ్యులు జంపాల రమేష్, కటోజు మదన్ చారి తదితరులు పాల్గొన్నారు.

హమాలీల కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి

- ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల చక్రపాణి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

హమాలీల సమస్యలపై ఫిబ్రవరి 1న కలెక్టర్ కార్యాలయాల ముందు చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. ముల్కనూర్ హమాలీ కార్మికులతో కలిసి ధర్నా కరపత్రాన్ని గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ హమాలీ కార్మికులకు ప్రమాద, ఆరోగ్య బీమా వర్తింపజేయాలన్నారు. 50ఏళ్లు పైబడిన కార్మికులకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. హమాలీ కార్మికుల ఎగుమతులు, దిగుమతులు ద్వారా సెస్ రూపంలో ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా హమాలీ కార్మికుల సంక్షేమానికి నయా పైసా ప్రభుత్వాలు ఖర్చు పెట్టడం లేదన్నారు. ప్రమాదాలు జరిగి కాళ్లు, చేతులు విరగడం, చనిపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు మాదిరిగా హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. వ్యవసాయ మార్కెట్లు సివిల్ సప్లై, ఎలక్ట్రిసిటీ స్టోర్స్, ఎఫ్‌సిఐ, ఐకెపి కేంద్రాల్లో పని చేస్తున్న హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్వామి, సంపత్, రాజు, శ్రీనివాస్, సమ్మయ్య పాల్గొన్నారు.

గాంధీజీ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జాతిపిత మహాత్మ గాంధీ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని డీసీసీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. గాంధీజి వర్ధంతి సందర్భంగా గురువారం హన్మకొండ లో ,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్ వద్ద ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రహీమున్నీసా బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి, బంక సరళ, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్, మహిళ నాయకులు గుంటి స్వప్న, జిల్లా నగర కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : జాతిపిత మహాత్మా గాంధీ జీవితం, ఆదర్శాలు ప్రతి తరానికి స్ఫూర్తినిస్తాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలసి, మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, ప్రపంచ రెడ్డి, రాజు, రాజేందర్, కట్టయ్య, వీరన్న, వాల్పదాసు రాము, లింగమూర్తి, కుమారస్వామి పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా ఛేదించవచ్చని నిరూపించి, వలసవాదుల చెరనుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి, ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, యూత్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్, డాక్టర్ బొల్లెపోగు రమేష్, పాక రమేష్, బత్తిని రవి, నరేందర్, రావుల రమేష్, అంబాల స్వామి, మండ సుమన్ గౌడ్, ఎర్రోళ్ల చైతన్యకుమార్, చల్లూరి వేణు, బాబురావు, గూడెల్లి నవీన్ కుమార్, వంగ నితిన్, అజయ్, అంబాల జగన్, ప్రభాస్, అంచనాగిరి వెంకటేష్, గోడిశాల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

కాంగ్రెస్ పార్టీ 420 కాంగ్రెస్ పాలనకు చర్మ గీతం పాడాలని ఏనుగుల రాకేష్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సచివాలయ ఆవరణంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు పరచాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటికీ కాంగ్రెస్ పాలనలోనికి వచ్చి 420 పూర్తయిందని, వెంటనే వారు ప్రకటించిన 420 హామీలు వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు. తెలంగాణ యావత్తు ప్రజానీకాన్ని మాయమాటలతో తీర్చలేని హామీలను ఇచ్చి అధికారంలోనికి వచ్చారని మండిపడ్డారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఏ రకంగా అభివృద్ధి చేయాలో తెలంగాణ పార్టీకి తెలుసు అని ఎద్దేవా చేశారు. రానున్న ప్రాదేశిక గ్రామపంచాయతీ ఎన్నికల దశ్య గెలువ లేమోనని 26న అనేక సంక్షేమ పథకాలు ఇస్తామని మాయమాటలు చెప్పిన, ఇప్పటివరకు తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన హామీని నెరవేర్చలేని నిరంకుషత్వ పాలన కాంగ్రెస్ పార్టీది అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ లాల్ మొహమ్మద్, మాజీ సర్పంచ్ కర్ర సోమిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్, నాయకులు బేర మధుకర్, శాతబోయిన రమేష్, లక్క శ్రీనివాస్, బేరా హరీష్, నాగబెల్లి విజయ్ కుమార్, మాచర్ల సుదర్శన్,మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఏకమై రాజ్యాధికారం కోసం పోరాడుదాం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆధిపత్యకులాల చేతిలో బందీ అయిన బీసీ కులాలకు రాజ్యాధికారంతోనే విముక్తి లభిస్తుందని అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ పూర్వఅధ్యక్షులు ఈగ మల్లేశం, తెలంగాణ రాష్ట్ర పద్మశాలీసంఘం వైస్ ప్రెసిడెంట్ గుండు ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 శాతం జనాభా ఉన్న బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 9,000 కోట్ల బడ్జెట్ లో కేవలం మూడు శాతం మాత్రమే కేటాయించి బీసీలను అవమానపరిచిందన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం తెలంగాణ జనాభా 3.63 కోట్లు ఉండగా అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 ఉన్నాయని ఇందులో బీసీ కులాల్లో 65శాతంపైగా జనాభా ఉన్నప్పటికీ 10 నుంచి 14 సీట్లు మాత్రమే లభిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన బీసీలకు స్థానిక రిజర్వేషన్లలో 42 నుంచి 60 శాతం రిజర్వేషన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. అగ్రవర్ణా లు కేవలం 5 నుంచి 6 శాతం ఉన్నారని అందుకు వారికి కేటాయించిన 10 శాతం ఈడబ్ల్యూఎస్ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 2న హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన హలో బీసీ... చలో వరంగల్ బీసీ రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలని బీసీలందరికి వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, సాంబారి సమ్మరావు, శివశంకర్, ఆదెపు రవీందర్, సామంతుల శ్రీనివాస్, వడ్నాల నరేందర్,చిప్ప వెంకటేశ్వర్లు, బచ్చు ఆనందం తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం ఉత్తదే..

- యధేచ్ఛగా అమ్మకాలు.. పెరిగిన వినియోగం



నవతెలంగాణ-ఎన్‌జీఓస్ కాలనీ

ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెనుముప్పుగా తయారయ్యాయి. నిషేదిత కవర్లు, వస్తువులను వినియోగించొద్దని, అమ్మకాలు జరపకూడదనే ఆదేశాలు అమలు కావడంలేదు.ఫలితంగా పట్టణాల నుంచి పల్లెలవరకు ప్రతీచిన్న అవసరానికి యధేచ్ఛగా వినియోగిస్తున్నారు.నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు బహిరంగం గానే విక్రయిస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ అడపాదడపాదాడులు చేస్తున్నా ఉక్కుపాదం మోపడం లేదు.

చూసీ చూడనట్లు..

ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చాలన్న లక్ష్యంతో అయిదేళ్ల క్రితం ప్రభుత్వ కార్యా లయాల్లో ప్లాస్టిక్ సీసాలకు బదులు స్టీలు, గాజు సీసాలను వినియోగించాలని ఆదేశాలు జారీ చేశారు. కొన్నాళ్లు అమలు చేశారు. 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన పాలిథిన్ కవర్ల విక్రయా లను నియంత్రించారు. వాటిని అమ్మేవారిపై చర్యలు తీసుకున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు కార్యక్ర మాలు చేపట్టారు. గాడిన పడుతున్న క్రమంలో వది లేశారు. దీంతో పరిస్థితి మళ్లీ మొదటికొ చ్చింది. నిషేడిత ప్లాస్టిక్ ఉత్పత్తులు ఇష్టా రాజ్యంగా వినియోగంలోకి వచ్చాయి. కందకాలు, ఖాళీ ప్రదేశాలు, మురుగుకాలువల్లో చేరడంతో వాటిని తొలగించేందుకు పారిశుధ్య సిబ్బంది ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. చెరువుల్లో మురుగుతో పాటు పాలిథిన్ కవర్లు చేరడంతో నీళ్ల కలుషితం అవుతున్నాయి.

కట్టడికి చర్యలు : గోడిశాల రవీందర్ , డిప్యూటీ కమిషనర్, జీడబ్ల్యూఎంసీ కాజీపేట



నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, వస్తువుల అమ్మకాలపై ప్రత్యేక కట్టడి చేపడతాం అన్నారు. ఎవరైనా నిబం ధనలకు విరు ద్ధంగా అమ్మితే వారిపై శాఖాపరంగా తగిన చర్యలు తీసుకుని అధికారులు, సిబ్బందితో తనిఖీలు చేయిస్తాం అన్నారు. ప్రజలు సైతం పాలిథిన్ స్థానంలో ప్రత్యామ్నాయ సంచులను వినియోగించాలని కోరారు.

కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సామాజిక పరివర్తకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి దామెర ఎమ్మార్పీఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ మాదిగ, వేల్పుల రాజకుమార్, దామెర రమేష్, వేల్పుల ప్రసాద్, దామెర కుమారస్వామి, ఈరెల్లి హరీష్,నక్క రాజేందర్, మొగిలి,నవీన్, రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు తొలగించిన జీపీ సిబ్బంది

నవతెలంగాణ-శాయంపేట

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పడడంతో గురువారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న రాజకీయపార్టీల ఫ్లెక్సీలను గ్రామ పంచాయతీ సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా సెంటర్ లైటింగ్ పోల్స్ ఉన్న చిన్న చిన్న ఫ్లెక్సీలను కూడా తొలగించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని అంబాల గ్రామానికి చెందిన రావుల పరమేశ్వర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా 1998లో అంబాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదివిన మిత్రులు తమ క్లాస్‌మేట్ కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పిం తమ వంతుగా సహాయంగా గురువారం రూ.50 వేలు అందజేశారు.స్నేహబంధానికి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగానిలిచిన ఈఘటన ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు ప్రశంసించారు.

హామీలు అమలయ్యే వరకు పోరాడుతాం

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎ న్నికల సమయంలో చేసిన హామీ లు అమలు చేసే వరకు పోరాడు తామని బిఆర్ఎస్ మండల అధ్య క్షులు బండి రజినీ కుమార్ అన్నా రు. బిఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్త నిరస నలో భాగంగా గురువారం హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భాషబోయిన రవీందర్ యాదవ్, భగవాన్ రెడ్డి,శరత్ కుమార్, చేరాలు, భగవాన్‌రెడ్డి, హేమంత్, జనార్ధన్, సాగర్, ఐలయ్య, లక్ష్మ య్య, దామోదర్, శ్రీనివాస్, అనిల్, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నిరసన

నవతెలంగాణ-శాయంపేట

బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో శాయంపేట మండల కేంద్రంలోని గాంధీ చౌక్ లో ఉన్న గాంధీ విగ్రహానికి మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించి కొమ్ముల శివ మాట్లాడుతూ 6 గ్యారంటీలను 420 హామీలను సంవత్సరం తిరిగేలోపు అమలు చేస్తామని అధికారం చేపట్టిన కాంగ్రెస్ 420 రోజులు గడుస్తున్నా అమలు చేయడం లేదని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్ మాజీ పరకాల మార్కెట్ కమి టీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కో-కన్వీనర్ పొడిశెట్టి గణేష్, పసుల ప్రవీణ్ కుమార్, కుతాటి రమేష్, డి సుమన్ అరికెళ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-వెంకటాపురం

గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం, పాత్రపురం, ఉప్పేడు, వీరాపురం, విఆర్‌కెపురం, వెంకటాపురం, మరికాల కొత్తూరు, మరికాల, రామకృష్ణాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎస్సైకొప్పుల తిరుపతి రావు దుప్పట్లు, తదితర వస్తువులు అందజేశారు. మారుమూల గిరిజన గ్రామాల పేద పిల్లలకు సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థ సిబ్బంది, మురళీధర్‌రెడ్డి, సతిష్, ఉపాధ్యాయురాలు జీవన జ్యోతి, గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు ముర్రం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో డాగ్ స్క్వాడ్ తనిఖీలు



నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలో గురువారం ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఏరియా, కిరాణం షాపుల్లో నార్కోటిక్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన రాంబో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లలపై నిఘా పెట్టాలని అన్నారు. విద్యాసంస్థల్లోనూ నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలని అన్నారు. మాదకద్రవ్యాలు గుర్తించడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ తెప్పించామని, మాదకద్రవ్యాలను అరికట్టడానికి తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ ఎస్సై జగదీష్, పోలీసులు సాంబయ్య, డాగ్ స్క్వాడ్ స్కీం బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ సహజం : ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమని, వృత్తిలో ఉన్నప్పుడు చేసిన సేవలే చిరకాలం గుర్తిండిపోతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్ ఉద్యోగ విరమణ వీడ్కోలు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు ఎంపీడీవో ఇక్బాల్ హుస్సేన్ స్వాగతం పలికారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎంపీడీవో దంపతులను ఎమ్మెల్యే సన్మానించారు. అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి డీపీఓ నారాయణరావు, తహసీల్దార్ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు దాట్ల శ్రీనివాస్, బుర్ర కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు, గ్రామీణ అభివృద్ధి సంస్థ నాయకులు, మండల ప్రజా పరిషత్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో రాణించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో జాతీయస్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మంజునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో జరిగిన జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలలో గెలుపొందిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు కందికట్ల వైష్ణవి, ఈరవేణి అంజలి, ఎండి రుబ్జా నైమా, గన్నంపల్లి హాసినికి మెమెంటోలు ఇచ్చి అభినందించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఇతర విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయిల క్రీడా పోటీల్లో రాణించాలని సూచించారు. సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమౌళి మాట్లాడారు. విద్యార్థులకు సరైన సైకిళ్ళు అందుబాటులో లేక రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించలేకపో తున్నారని అన్నారు. స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సైకిళ్ల ను సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆధీనంలో ఉన్న క్రికెట్ కిట్లను కలెక్టర్‌తో మాట్లాడి మండల క్రికెట్ క్రీడాకారులకు త్వరలోనే పంపిణీ చేస్తానన్నారు. నేషనల్ సైక్లింగ్ కాంపిటీషన్ తెలంగాణ టీం కోచ్‌గా వ్యవహరించిన పెద్దాపూర్ జెడ్పీహెచ్ఎస్ పీడీ కూస మమత ను ఎమ్మెల్యే అభినందించారు. జిల్లా స్పోర్ట్స్ అధికారి చిర్ర రఘు, సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ ఆనంద్, కోశాధికారి సాంబరాజు పాల్గొన్నారు.

భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్‌గా బిర్రు శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్‌గా బిర్రు శ్రీనివాస్ నియమితుల య్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన టి రాజేశ్వర్ వరంగల్ నగరపాలక సంస్థకు బదిలీ అయ్యారు. కాగా గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బిర్రు శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి విజయలక్ష్మిని జెడ్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు.

మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్‌రెడ్డి




నవతెలంగాణ-గణపురం

మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడవాలని బీఆర్ఎస్ మండల అధ్య క్షులు మోతె కరుణాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి చెల్పూర్ గ్రామంలో మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. దేశానికి వెన్నుముక రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొ డుస్తోందన్నారు. రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని నమ్మబలికి ఏడా దిపాటు రైతులను మళ్లీ అప్పుల పాలు చేసిందన్నారు. ఎరువులు, విత్తనాల కోసం మళ్లీ క్యూలైన్లు కట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. కరెంట్ కోతలు, వరికి రూ.500 బోనస్ ఇస్తామని కొందరికే ఇచ్చారన్నారు. మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామని, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం అందిస్తామని మోసం చేసిందన్నారు. ఇలా అనేక హామీలిచ్చి ప్రజలను మోసం చేసిం దన్నారు. బీఆర్ఎస్ హయాంలో భర్తీ చేసిన ఉద్యోగాలను కాంగ్రెస్ భర్తీ చేసి నట్టు చెప్పుకుంటూ నీచ రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. మాజీ సర్పంచ్‌లు నడిపెల్లి మధుసూదన్‌రావు, పెంచాల రవీందర్, ఉపసర్పంచ్ ఎండీ రజియా, మహిళా మండల అధ్యక్షురాలు మేకల రజిత, సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి, రవీందర్, శ్రీనివాస్ రావు, గ్రామశాఖ అధ్యక్షుడు అల్లూరి శ్రీను, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

మండల అధ్యక్షులు అల్లం రవీందర్



నవతెలంగాణ-చిట్యాల

గ్రామ గ్రామాన బీఆర్ఎస్‌ను బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ అ న్నారు. గురువారం మండలంలోని ఏలేటి రామయ్యపల్లె గ్రామంలో బీఆర్ ఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా అల్లం రవీందర్ బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి 420 రోజులైనప్పటికీ సంపూర్ణంగా అమలుపరచలేదని విమ ర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తే కేసులు పేరిట ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా నరిగ అశోక్, ఉపాధ్యక్షులుగా తుమ్మ మహేందర్, ఏలేటి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గుర్రే రాజయ్య, కార్యదర్శిగా కంచు రవీందర్, కోశాధికారిగా ఉమ్మనవేని రాజుతోపాటు కార్యవర్గ సభ్యులను, యూత్ కమిటీని ఎన్నుకున్నారు. మండల, జిల్లా నాయకులు పిట్ట సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్‌గౌడ్, మడికొండ రవీందర్ రావు, యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్, రాజు, నరేష్, మార్కెట్ మాజీ డైరెక్టర్ రాజ్ కుమార్, రవీందర్‌గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మైనర్ టు మేజర్‌లకు అందని పరిహారం ?

- అర్హులైన జాబితా సిద్ధమైనా కానరాని వైనం
- ఆందోళనలో నిర్వాసితులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల కాపురంలోని ఓసీపీ బ్లాక్-1 బొగ్గు తవ్వకాల్లో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజి ఇచ్చి, అండర్ ఏజ్ మైనర్ టు మేజర్ యువతకు పరిహారం ఇవ్వకుండా జెన్కో, రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకొన్నారు. దీంతో నిర్వాసితులు ఆందోళనకు గురవుతున్నారు. బొగ్గు గనుల ఏర్పాటు సమయంలో మైనర్లుగా ఉన్న వారు పరిహారం ఇచ్చే సమయానికి అర్హత సాధించలేకపోయారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లింపులో భాగంగా అధికారుల నివేదిక ప్రకారం కాపురం గ్రామంలో ఇళ్ల సేకరణ నోటిఫికేషన్ నాటికి నిర్వాసితుల్లో 2017 జూలై 31 నాటికి, తాడిచర్ల ఎస్సీకాలనీలో 2008 జూన్ 18 కట్‌అఫ్ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, పెళ్లికానీ అమ్మాయిలు ఆర్‌ఆండ్‌ఆర్‌కు అర్హులుగా పేర్కొన్నారు. ఇందులో భాగంగా తాడిచర్ల ఎస్సీ కాలనీలో 69, కాపురంలో



202మందిని ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ లబ్ధిదారులను గుర్తించారు. 134మంది పరిహారం ఇవ్వడంతో పాటు ప్లాట్లను సైతం అందించారు. ఇంకా 137మందికి ప్లాట్లు ఇవ్వడంలో పెండింగ్ ఉన్నాయి. ఈ క్రమంలో పరిహారం చెల్లించే కటాఫ్ తేదీ నాటికి 18 ఎళ్లు నిండిన వారికి నాయ్యం చేయాలని రెవెన్యూ, జెన్కో అధికారులకు విన్నవించారు. దీంతో జెన్కో, రెవెన్యూ అధికారులు ఓ తేదీని నిర్ణయించి, దీంతో మైనర్ టూ మేజర్ జాబితాను సిద్ధం చేసి జెన్కో ఉన్నతాధికారుల ఆమోదం కోసం ప్రతిపాదనలు పంపించారు. పీడీఎఫ్ కట్‌ఆఫ్ డేట్ నాటికి 18 సంవత్సరాలు లేని వారు కాపురం, తాడిచర్ల ఎస్సీ కాలనీలో 54మంది ఉన్నట్లు గుర్తించారు. సదరు లబ్దిదారులను మైనర్ టూ మేజర్ జాబితా తయారు చేసి నోటిఫికేషన్ విడుదల చేశారు.

ముందుకు కదలని జాబితా..

2023 మే 11న తాడిచర్ల గ్రామ పంచాయతీ, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయంలో తాడిచర్ల ఎస్సీ కాలనీలో 36మంది, కాపురం గ్రామంలో 18మందితో కూడిన మైనర్ మేజర్ జాబితాను ప్రచురించారు. ఆ జాబితా ఆమోదం కోసం జెన్కో ఉన్నతాధికారులు పంపించారు. ఏళ్లు గడుస్తున్న నిబంధనల ప్రకారం తాము పరిహారానికి అర్హులమైనా తమకు ఎందుకు పరిహారం అందటంలేదని నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారు. అన్ని రకాల పరిహారాలు చెల్లించిన జెన్కో 18 ఏళ్ల నిండిన మైన్ టు మేజర్ మారిన తమను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. తమను మభ్య పెట్టాడానికే మైనర్ టూ మేజర్ నోటిఫికేషన్ కార్యాలయాల్లో ప్రచురించి, జెన్కో, రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకున్నారని ఆరోపిస్తున్నారు. అసలు తమకు పరిహాం ఇస్తారా లేదా అనేది స్పష్టం చేయాలని కోరుతున్నారు.

కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు. : డిగిని విష్ణు



మైనర్ టూ మేజర్ జాబితా నోటిఫికేషన్ జాబితాలో నా పేరు వచ్చిందని, పరిహారం ఎప్పుడు ఇస్తారు అని అధికారులకు పట్టించుకోవడం లేదు.రెవెన్యూ కార్యాలయం చుట్టూ ఏళ్లుగా ప్రదక్షిణలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు.ఇప్పటికైనా మమ్మల్ని గుర్తించి, పరిహారం ఇయ్యాలి.

మాపై చిన్నచూపు : కండేల నరేశ్



జాబితాలో కటాఅఫ్ తేదీ నాటికి 18 సంవ త్సరాలు లేవని ప్యాకేజీలో నా పేరు రాలేదు. నాయ్యం చేయాలని రెవెన్యూ, జెన్కో అధికారులకు విన్నవించుకున్నాం. దీంతో మైనర్ టూ మేజర్ జాబితాలో పేరు నమోదు చేశారు. పరిహారం కోసం అధికారుల వద్దకు వెళ్తే పట్టించుకోవడం లేదు.అదికారులు మాపై చిన్న చూపు చూస్తున్నారు.

'కుష్టు' పట్ల అవగాహన పెంపొందించుకోవాలి


- ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి



నవతెలంగాణ-గణపురం

కుష్టు వ్యాధిపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని ప్రోగ్రాం ఆఫీ సర్ డాక్టర్ ఉమాదేవి అన్నారు. గురువారం చెల్పూర్ ప్రభుత్వ పాఠశాలలో లెప్రసీ వైద్యురాలు డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి మ చ్చలు సహజ చర్మపు రంగు కంటే తక్కువ రాగి రంగుతో ఉంటాయన్నారు. మచ్చ కు స్పర్శ ఉండదని, ఒక్కటి నుండి 5 మచ్చలు ఉన్నవారికి ఆరు నెలలు, ఆరు మచ్చల కంటే ఎక్కువ ఉన్నవారికి 12 నెలలు చికిత్స ఉంటుందన్నారు. చర్మం పై ఎలాంటి మచ్చలు ఉన్నా వైద్య ఆరోగ్యశాఖ వారిని సంప్రదించాలన్నారు. కుష్టు వ్యాధి చికిత్స అన్ని వైద్య ఆరోగ్య కేంద్రాలలో ఉందని తెలిపారు.


వైద్యాధికారిని డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో...



నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం నేటి నుండి వచ్చే నెల 13 వరకు జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత దేశంగా మార్చాల న్నారు. ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది కుష్టు వ్యాధిగ్రస్తుల ను గుర్తించి వారికి చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. లెప్రసీ నోడల్ పర్సన్ బిక్షపతి, సూపర్వైజర్స్ సునీత, జమున, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


డాక్టర్ హిమ బిందు ఆధ్వర్యంలో...



నవతెలంగాణ-రేగొండ

రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కుష్టు వ్యాధిపై రోగులకు డాక్టర్ హిమాబిందు అవగాహన కల్పించారు. చర్మంపై స్పర్శ లేని రాగి వర్ణం రంగు గల మచ్చలు ఉంటే అశ్రద్ధ వహించకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చూపించుకోవాలని అన్నారు. డీపీఎంఓ ఈర్య నాయక్, డాక్టర్లు చందన, రూపేష్, హెల్త్ సూపర్వైజర్ వినోద లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ పోచయ్య, ఫార్మసిస్ట్ సులక్షణ, నోడల్ పర్సన్ ఎ రామారావు, తదితరులు పాల్గొన్నారు.


జాతీయ కుష్టు నిర్మూళన కార్యక్రమం



నవతెలంగాణ-టేకుమట్ల

వెలిశాల పీహెచ్‌సీ డాక్టర్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టి వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేపించారు. కుష్టు నిర్మూలన పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ మధురిమ, హెచ్ఈఓ జమాలుద్దీన్, హెచ్‌వీ విజయ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఫార్మసిస్ట్ విద్యాసాగర్, ఎల్‌టి బుచ్చిబాబు, స్టాఫ్ నర్స్ కాంచన, చిత్ర, ఏఎన్ఎం సంగీత, భాగ్య, సునిత, రేణుక, మంజుల, కాంటిజన్స్ వర్కర్ సారయ్య, కృష్ణస్వామి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారిని సుస్మిత ఆధ్వర్యంలో...



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాత్మాగాంది వర్ధంతి, స్పర్శ్ జాతీయ కుష్టు నిర్మలన అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం కాళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారిని సుస్మిత ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు లెప్రసి ప ట్ల అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినితో ప్రతిజ్ఞ చేయించారు. హెల్త్ సూపర్వైజర్ సమ్ము, లెప్రసీ నోడల్ పర్సన్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం రాజమణి, ఉపాధ్యాయులు సునిత, సుస్మిత, జ్యోతి, ఆశ కార్యకర్తలు శ్రీలత, సుశీల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి పట్ల అవగాహన



నవతెలంగాణ-వాజేడు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మహేందర్, డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో గురువారం యాంటీ లెప్రసీ డే అవగాహన సదస్సు నిర్వ హించారు. అనంతరం లెప్రసి ర్యాలీ నిర్వహించారు. ఏఎన్ఎం నాగేంద్ర కుమారి, లలిత కుమారి, అనూష, హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్‌గా సతీష్



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం విద్యా విభాగం జిల్లా కన్వీనర్ కాటారం మండల కేంద్రానికి చెందిన స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు కొట్టె సతీష్ నియమితులయ్యారు. ఫోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమ శ్రీనివాస్ గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సతీష్ చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవకాశం ఇచ్చినట్లు చైర్మన్ పేర్కొ న్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి సతీష్ కృతజ్ఞ తలు తెలిపారు.

గిరిజన గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి





జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు

దట్టమైన అటవీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాల సమస్యల్ని దశలవారీగా పరిష్కరించి మెరుగైన వైద్య సేవలందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. గురువారం జిల్లాలోని ఐలాపూర్, కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి ఆయా గ్రామాల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండాయి గ్రామంలో సమ్మక్క సారక్క వనదేవతలను దర్శించుకున్నారు. పూజారి కాక వెంకటేశ్వర్లు గిరిజన సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కలెక్టర్ మాట్లాడుతూ... గిరిజన గ్రామాల ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడానికి వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా ప్రత్యేక అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. సత్వర వైద్య సేవలను అందించడానికి స్థానికంగా ఉండే వారితో విధులను నిర్వహిస్తామని, అన్నారు. ఏజెన్సీ గ్రామాలలో రోడ్ల సౌకర్యం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ నెల 12 నుండి కొండాయి గ్రామంలో జరిగే మినీ మేడారం జాతర సందర్భంగా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను మధ్యాహ్నం భోజనం అందజేతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

కొండపర్తిని జిల్లా కలెక్టర్ సందర్శన

నవతెలంగాణ -తాడ్వాయి

తాడ్వాయి మండలం గవర్నర్ విష్ణుదేవ్ దత్తత గ్రామం కొండపర్తిని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర గురువారం సందర్శించి పరిశీలించారు. గ్రామంలో నిర్మిస్తున్న షెడ్లను పరిశీలించారు. పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఏజెన్సీలోని మారుమూల ఆదివాసి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలనిఆదేశించారు. ఘట్టమైన అడవి ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీర భద్రం, ఆయా శాఖల సంబంధిత అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





ఇచ్చిన హామీలు అమలు చేయాలని మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ వినతి

నవతెలంగాణ- ములుగు

కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీల అమలులో జాప్యం పట్ల ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి ములుగు మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి గురువారం వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె మొదట గాంధీజీ విగ్రహానికి స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను, హామీలను నెరవేర్చడంలో సీఎం రేవంత్ విఫలమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి హామీలు అమలు చేయాలన్నారు. పార్టీ ములుగు మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, గొర్రె సమ్మయ్య, విజయరామ నాయక్, మహేష్, సాగర్ ,రఘు, రమణయ్య, బాబు, పాలెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బూటకపు హామీల ప్రభుత్వాన్ని మేల్కొల్పాలి

బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న



నవతెలంగాణ-గోవిందరావుపేట

బూటకపు హామీలతో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహాత్మా గాంధీ మేల్కొల్పాలని బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు అమలు పరచాలని మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహనాయక్‌మహాత్మాగాంధీ చిత్ర పటానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. జంపన్న హాజరై మాట్లాడారు. ఇచ్చిన హామీలు అన్ని వంద రోజుల్లో నెరవేరుస్తామని చెప్పిన సీఎం రేవంత్ నేడు పూటకో మాట మాట్లాడుతూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. అనంతరం కాంగ్రెస్ 420 హామీ పుస్తకాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీలు స్వరూప, చందులాల్, ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య, మాజీ సర్పంచ్ భూక్యా దేవా, డాక్టర్ హేమాద్రి, రెన్ల శ్రీనివాస్, ఉద్యమ నాయకులు ఊట్ల మోహన్, ఎండి ఫక్ర్‌ద్దీన్, ఉపాధ్యక్షులు మల్లేష్‌గౌడ్, సీనియర్ నాయకులు రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ 77వ వర్ధంతి



నవతెలంగాణ-గోవిందరావుపేట

భారత జాతిపిత మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సభను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో చల్వాయి గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. మహాత్ముడి వల్లే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. జాతి ఐక్యతను, సమగ్రతను కాపాడేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శం అన్నారు. మహనీయుడి ఆశయాలు కొనసాగించాలన్నారు. ములుగు జిల్లా గ్రంధాల య సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్



నవతెలంగాణ- ములుగు

ఆశా వర్కర్లకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు తదితర ప్రభుత్వ సంక్షేమ పథ కాలు వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీకి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లను ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ స్కీం కింద నియమించారని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా ఇప్పటికీ గుర్తించబడలేదని అన్నారు. వారికి పారితోష్కాల పద్ధతిలోనే అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని అన్నారు. ఆశాలందరూ బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద మహిళలు అన్నారు. అందరూ దారిద్రరేఖకు దిగువన ఉన్న వారేనని అన్నారు. ఇల్లు లేని అర్హులైన ఆశలను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. పెన్షన్లు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ నీలాదేవి, సీహెచ్ మంజుల, జి రమాదేవి, కవిత, సంధ్య, ఈశ్వరి, కేతా, రజిత, సౌజన్య, శోభ, వాణి, సరోజన తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్.. ఫ్లెక్సీలు తొలగింపు



నవతెలంగాణ -తాడ్వాయి

తెలంగాణలో పట్టభద్రులు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల షెడ్యూలు కేంద్రం ఎన్నికల సంఘం విడుదల చేయడంతో, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేప థ్యంలో మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ ప్రాంతాల్లో ఉన్న ఫ్లెక్సీల ను మండల అధికారులు డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీఓ శ్రీధర్ రావు గురువారం మేడారంలో ఫ్లెక్సీలను తొలగించారు. రాజకీయ పార్టీలకు ఇతరత్రా లకు సంబంధించిన ఫ్లెక్సీలను తొలగించారు. ఎవరైనా ఎన్నికల కోడ్‌కు విరు ద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇందుకు రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని కోరారు.

రామప్ప దేవాలయంను విదేశీయుల సందర్శన

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయంను గురువారం ఇంగ్లండ్ దేశానికి చెందిన నిక్, లియా దంపతులు లండన్ కు చెందిన రిసెర్చ్ స్కాలర్ రాస్ మెల్విన్ వేరువేరుగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. లియా నిక్ దంపతులు ఇండియాలో 120రోజులపాటు బైక్ పై పర్యటిస్తున్నామని, ఇప్పటికే 90 రోజులు పూర్తిచేసుకున్నట్టు తెలిపారు. రామప్ప కట్టడం అద్భుతంగా ఉందని కొనియాడారు. రీసెర్చ్ స్కాలర్ రాస్ మెల్విన్ మాట్లాడుతూ ఇండియా, ఇక్కడి వారసత్వ కట్టాడాలు తమకు ఇష్టమన్నారు. అందుకే ఇక్కడి కట్టడాలపై రీసెర్చ్ చేయడానికి వచ్చామన్నారు. వారి వెంట అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్ ఉన్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు.



2ఆర్ 16ఎల్ కాలువ పనులను పరిశీలన

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రం పాత చెరువుకు వచ్చే కాలువ 2ఆర్16ఎల్ పనులను మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి గురువారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరకాల కోరిక అయిన అనతి కాలంగా పెండింగ్లో ఉన్న చివరి దశకు చేరుకోగా రేపటిలోగా కాలువ నుండి నీరు చెరువుకు చేరుకుంటుంది అని తెలిపారు. వారితో పాటుగా ఓబీసీ జిల్లా చైర్మన్ లోకుట్ల ప్రవీణ్, మార్కెట్ డైరెక్టర్ లు నీలం మోహన్, బుర్రెడ్డి శ్రీలత రెడ్డి, నాయకులు మాజీ జెడ్పిటిసి సంజీవరెడ్డి, దూసరి గణపతి, బుర్రెడ్డి రాజా రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దామెర నాగరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పాడెద రాశేఖర్, జీడికల్ దేవస్థానం డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, భగు మహర్షి, వంగ ఉప్పలయ్య, బోయిని జంపన్న, కడకంచి రమేష్ , బత్తిని అశోక్ కుమార్ గౌడ్, బెజ్జం ఆంజనేయులు, బుషిగంపల ఆంజనేయులు , ముమ్మాడి శ్రీనివాస్, బిట్ల ఉప్పలయ్య, ఎండీ.అపజల్ తదితరులు ఉన్నారు.

గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



వారం రోజుల క్రితం కుల వత్తి నిర్వహణలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతుండగా జారీ కింద పడడంతో మరణించిన గీత కార్మికుని కుటుంబానికి గౌడ ప్రొఫెషనల్ అండ్ అఫీషియన్స్ జనగామ జిల్లా శాఖ ప్రతినిధులు గురువారం రూ.20 వేల నగదును అందించారు. జనగామ మండలం పసరమడ్ల గ్రామానికి చెందిన ఆరే ఐలయ్య గౌడ్ అనే గీత కార్మికుడు ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి అక్కడికక్కడే మరణించిన విషయం తెలిసిందే. మరణించిన ఐలయ్య గౌడ్ కుటుంబాన్ని గోపా జనగామ జిల్లా ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గోపా జనగామ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి బైరగోని శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి దూడల రాజా సంపత్ గౌడ్, జనగామ మండల గౌరవ అధ్యక్షుడు అధ్యక్షుడు సుదగాని కష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కల్లపు ఉపేందర్ గౌడ్, కోశాధికారి నామాల యల్లేష్ గౌడ్, జిల్లా సలహాదారులు వగలబోయిన విజయ్ కుమార్ గౌడ్, బత్తిని చొక్కయ్య గౌడ్, గునిగంటి రామకష్ణ గౌడ్ పాల్గొన్నారు.

అందరికీ న్యాయం చేయడమే ప్రజాపాలన ధ్యేయం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజా పాలనలో ప్రజలందరికీ న్యాయం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మార్గంలోనే పరిపాలనను కొనసాగిస్తున్నారని ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ అన్నారు. స్థానిక 25వ వార్డులోని గణేష్ వాడలో 3-6-14 ఇంటిపై ఓనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ పార్టీ తరఫున తాము సంబంధిత అధికారులతో కలిసి బాధితుల వద్ద గురువారం వివరాలు సేకరించినట్లు తెలిపారు. సదరు ఇంటిపై ఇతరులు ఫోటో దిగి ఇందిరమ్మ ఇల్లుకు అప్లై చేసుకున్నారని బాధితులు ఆరోపించినట్లు వివరించారు. లబ్దిదారులకు అధికారులకు చిన్న సమాచార లోపం వల్ల తప్పు జరిగే అవకాశం ఏర్పడిందని, ఇందులో అధికారులది కానీ లబ్ధిదారులది కానీ తప్పు లేదని, సమాచారాలు లోపమేనని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తూ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గత పాలకులైన బిజెపి ప్రభుత్వము, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయలేదని, ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. ఆయా పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. సమస్యను సంబంధిత అధికారులు, కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చినట్లు చెప్పారు.

అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం పై మంత్రి కోమటిరెడ్డి వెంటనే స్పందించాలి

నవతెలంగాణ-జనగామ



బాణాపురం బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించాలి అని సిపిఎం జనగామ పట్టణ కమిటీ నాయకులు ధరావత్ మహేందర్ డిమాండ్ చేశారు. జన గామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు గురువారం నాటికి 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను ధరావత్ మహేందర్ ప్రారంభించారు. ఈ దీక్షలో సిపిఎం నాయకులు ఎర్ర అనిత, భాస్కర్, భరత్, సుమన్, మౌనిక, సుధాకర్, తాటివసంత, కాసుల నీల, గుగ్గిళ్ళ పద్మ, మాలోతు ఈరమ్మ, మాచర్ల కుమారి, కాసుల రాజేశ్వరి, సరోజ, మాచర్ల మౌనిక, శ్రీపతి మమతలు కూర్చున్నారు. ప్రధానంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ విషయంపై స్పందించి అధికారులకు ఆదేశించాలన్నారు. లేకుంటే ప్రియా సమస్యలపై ఆయా రాజకీయ పార్టీలను ఐక్యం చేసి ప్రజా ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బూడిది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీలింగ్ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలి

ఫిర్యాదు చేసిన పట్టించుకోని తాసిల్దారు

జలగం సోమయ్య, జలగం వెంకటయ్య

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



ప్రభుత్వ సీలింగ్ భూమిని మాజీ ప్రజాప్రతినిధి ఆక్రమించి కబ్జా చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజా సంఘాల నాయకులు, స్థానికులు విమర్శిస్తున్నారు. గురువారం పాలకుర్తి మం డల కేంద్రంలో దర్దేపల్లికి చెందిన జలగం సోమయ్య జలగం వెంకటయ్యలు గురువారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ దర్దేపల్లి బీఆర్ఎస్ తాజా మాజీ స ర్పంచ్ ఇమ్మడి ప్రకాష్ గ్రామసీలింగ్ భూమి 681,682 సర్వే నెంబర్లలో గల 2 ఎకరాల భూమిని ఆక్రమించుకొని రెండుఇండ్లకు స్థలాలను అమ్ముకున్నాడని తెలిపారు. కొంత భాగం టేకు చెట్లనుకూడ పెంచుతున్నాడని, ఇటీవల కాలంలో 12 పిల్లర్లతో గోదాము నిర్మిస్తున్నా గ్రామపంచాయతీ వారు, గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్కు కూడా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించు కోవడంలేదని వాళ్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆర్డిఓకు కలెక్టర్కు దరఖాస్తు చేసినా స్పందన లేదని నిరసన వ్యక్తం చేశారు.ఈ సీలింగ్ భూమిలో సెట్ టవర్ కూడా నిర్మాణం చేసి అట్టి టవర్ కంపెనీ వారు ఇచ్చే నెల వారిగా పారితోషికం కూడా ప్రకాశం అనుభవిస్తున్నాడన్నారు. సెల్ టవర్ కూడా సీలింగు భూమిలో ఏ విధంగా నిర్మాణం చేపట్టారో మాకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే చొరవచూపి ప్రకాష్ ఆక్రమించిన సీలింగ్ భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలుపరచాలి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని పకడ్బం దీగా అమలుపరచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం, సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, ప్రజా సం ఘాల జిల్లానాయకులు ఏదునూరిమదార్, మాసంపల్లి నాగయ్య అన్నారు. గురువారం పాలకుర్తి ప్రజాసంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆర్ఓఆర్చట్టం ప్రతిపాదికగా వారసత్వ భూ రికార్డులు పరిశీలించాలని. గత ప్రభుత్వం ధరణి ద్వారా వారసత్వం, ఖాస్తులో ఉన్న ఈ రెండింటిని రద్దు చేయడం వల్ల దరిణిలో అనేక లోపాలు జరిగాయని. దానివల్ల ఒకరి భూమి మరొకరి పేరు మీద ఖబ్జాలో లేని వారు కూడా ధరణి ద్వారా పట్టా పొంది వేలకు వేల రూపాయలు రైతుబంధుతో లబ్ధి పొందారని నిజమైన అర్హులు డబ్బులు లేక పట్టాలు పొంద లేక ఇబ్బంది పడ్డారన్నారు. ఆ భూములను రెవెన్యూ అధికారులు పరిశీలించి నిజమైన హక్కుదారులకు తక్షణమే పట్టా హక్కు కల్పించాలని అన్నారు.

రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ ఏఈ, ఏడిఈ

నవతెలంగాణ-జఫర్ గడ్



గత ఆరు నెలల క్రితం మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని శివారు రైతుల బావల వద్ద గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్ఫారం దొంగిలించడం జరిగింది. విషయంపై సంబంధిత కరెంటు ఏఈకి విన్నవించడం జరిగింది. సంబంధిత అధికారులు రైతులకు మరల ట్రాన్స్ ద్వారా బిగిస్తామని బిగించడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని శివారు రైతులు యాతం సమ్మయ్య, బక్కం సతీష్ రైతుల రైతుల యొక్క సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగిందని, ఇట్టి విషయంపై ఏఈ, ఏడి మరలా మీకు విద్యుత్ ట్రాన్స్ఫారం బిగిస్తామని చెప్పడం జరిగింది. ఆరు నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యుత్ ట్రాన్స్ఫారం బిగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న, ఏఈ, ఏడి వెంటనే , రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫారం బిగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి జఫర్గడ్ సబ్స్టేషన్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్ యాతం సమ్మయ్య బక్కం సతీష్ గాదె నాగయ్య పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ

కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. గురువారం, జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి ఫిబ్రవరి 13 వరకు జిల్లా వ్యాప్తంగా ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలన కోసం జాతిపిత మహాత్మాగాంధీ ముందుండి ఎంతగానో కషి చేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో అంటరానితనం ఎక్కువగా ఉండేదని, ఈ వ్యాధి పట్ల వివక్ష చూపించేవారని, 1986 నుంచి కుష్టు నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వ పరంగా ఆరోగ్య శాఖ ద్వారా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధికి బహుళ ఔషధ చికిత్స (ఎం డి టి) ఉందని, ఈ వ్యాధి ఉన్న రోగులను ముందుగానే గుర్తించి, 6-12 నెలల పాటు చికిత్స అందిస్తారని, చర్మంపై స్పర్శ, నొప్పి, దురదలేని మచ్చలు, చెవులపై, వీపు పై నొప్పిలేని బుడుపుల లక్షణాల వల్ల ఈ వ్యాధిని గుర్తించవచ్చన్నారు. ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని, దీని నివారణపై మరింతగా విస్తతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.

అంతకుముందు కుష్టు వ్యాధి నిర్మూలన, నివారణపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అదే పాఠశాల లోని విద్యార్థులకు అందించే భోజన వసతులను తనిఖీ చేసి, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ నేపథ్యంలో వంట చేసే విధానాన్ని పరిశీలించి, ఈ రోజు మెనూలో ఏం ఉంది..?, ఏం వంట చేశారు..?, మెనూలో గుడ్లు ఏరోజు పెడుతున్నారు... ?, మధ్యాహ్న భోజనం ఎన్ని గంటలకు వడ్డిస్తారు? వంటి తదితర వివరాలపై ఆరా తీశారు. వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, వంటలను నాణ్యతతో శుచిరుచికరంగా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, భాస్కర్, వైద్యులు స్వర్ణ కుమారి, శ్యామ్కుమార్, హెడ్ మాస్టర్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించండి



మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-జనగామ

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా చేస్తున్న అక్రమ అరెస్టులను ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తెలిపారు. గురువారం పట్టణ సమీపంలోని యశ్వంతపూర్ బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అబద్ధాల, అవినీతి ఎగవేతల పాలన కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తుందని విమర్శించారు. ప్రధానంగా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ కార్యకర్తలను, నాయకులను అక్రమ అరెస్టు చేసి జైల్లపాలు చేస్తున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీకి మారిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఇప్పటికే ఆరుగురుని అరెస్టు చేసి జైల్లో పెట్టించారని అన్నారు. రంగులు మార్చే ఊసరవెల్లిలా వివరించే కడియం శ్రీహరిని ప్రశ్నించినందుకు నియోజకవర్గంలోని శ్రీపతి పల్లి గ్రామానికి చెందిన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ కెసిరెడ్డి మనోజ్ కుమారును అరెస్టు చేయడం కడియం శ్రీహరి కక్ష సాధింపు చర్యనని విమర్శించారు. 1994 నుంచి 2004 వరకు టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించిన కడియం శ్రీహరి దళిత దొరగా, కల్నాయకగా పేరు గడించారన్నారు. పార్టీ ఫిరాయింపు కేసు సుప్రీంకోర్టులో ఉందని, మధ్యంతర ఎన్నికలు వస్తే కడియం శ్రీహరికి డిపాజిట్ దక్కదు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శిక్షణ రహితంగా విమర్శించడంతోపాటు హరీష్రావు, కేటీఆర్, కవితపై కక్ష సాధింపు కేసులు పెడుతున్నారని విమర్శించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు చేవెళ్ల సంపత్, మాజీ జెడ్పిటిసి మారపాక రవి, గండి యాదగిరి, శేఖర్, విజయ్, తిరుమల్ రెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారిపై చర్యలు తీసుకోవాలి



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం

నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న బాల యేసు పాఠశాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డీఈఓ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం కోరారు. గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషను కలిసి వినతి పత్రం అందజేశారు. విద్య హక్కు చట్టంతోపాటు ప్రభుత్వాన్నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాల గురించి కలెక్టర్ కు వారు వివరించారు. ఈ సందర్భంగా ధర్మపక్షం మాట్లాడుతూ గత రెండు నెలలు క్రితం దేవరుప్పుల మండలంలోని బాలయేసు స్కూల్ పై ఫిర్యాదు చేస్తే డిఈఓ కనీసం విచారణ కూడా చేపట్టలేదు అన్నారు. స్కూల్ యాజమాన్యంకి తొత్తుగా వ్యవహరిస్తు చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారు అని అన్నారు. బాల యేసు పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోపాటు అనుభవం లేని డ్రైవర్స్ తో బస్సులను నడుపుతుంది అన్నారు. ఈ విషయంపై డీటీవో ఒక ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు.

శిక్షణ, డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లతో 100 మంది విద్యార్థులను బస్సులలో కిక్కిరిసి తరలిస్తుండగా ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు బాధ్యత వహించాలి అని ప్రశ్నించారు. విద్యార్థుల తల్లదండ్రుల నుండి ఇష్టాను సారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఫీజులు వసూలు చేయాలని నిభందనలు ఉన్న కూడా చట్టాన్ని ఉల్లంఘిస్తూన్నారు అన్నారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్యం వలన రెండు నెలల క్రితం పేద విద్యార్థి బస్సు కింద పడి చనిపోతే రాజకీయ నాయకుల అండదండలతో రాజీ చేసుకున్నారు అన్నారు. రెండు నెలల నుండి జిల్లా విద్యాశాఖ అధికారులు కనీసం విచారణ జరపకుండా స్కూల్ యాజమాన్యం కు సానుకూలంగా ఉండటం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా అదనపు కలక్టర్, జిల్లా కలక్టర్ గతంలో డీఈఓ ను విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కోరిన ఇప్పటికీ నివేదిక ఇవ్వకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని అన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాధికారి, డిటిఓ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుమా, ఆర్య తదితరులు పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికులకు అండగా కేజీకేఎస్ సేవలు అభినందనీయం

జీకేఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎక్సైజ్ సూపర్డెంట్

నవతెలంగాణ-జనగామ

కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేజీ కేఎస్ వారికి అండగా ఉండడం అభినందనీయమని జనగామ జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ అనిత అన్నారు. గురువారం స్థానిక ఎక్సైజ్ జిల్లా సూపరింటెంట్ కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం 2025 నూతన క్యాలెండర్ ను ఎక్సైజ్ సూపర్ డెంట్ అనిత చేతుల మీదుగా ఆవిష్కరించారు. జరిగింది. ఈ సందర్భంగా సూపరిండెంట్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తానన్నారా దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య బాల్నే వెంకట మల్లయ్యలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జన్నగోని శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేష్, పరిదిల భాస్కర్ , బసవగాని మహేందర్, మార్క ఉపేందర్ అంబాల



శ్రీనివాస్ ,నామాల శ్రీనివాస్, ఎక్సైజ్ సిబ్బంది రాములు ,రవీందర్, రామ్నాథం ,మధుకర్ ,సందీప్,కుర్ర రాజు,బండపల్లి శంకరయ్య, బుషిగంపల సమ్మయ్య బైరగోని వెంకటయ్య, ఉప్పునుంతల అయోధ్య మొల్గూరి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన తాడెం పాపయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతుని కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాడెం రవితోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పాపయ్య పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, నాయకులు



గణపురం సురేష్, దొంతమల్ల గణేష్, పాము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల అందజేత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో గురువారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జెడ్పీ సీఈవో మాధురీ షా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏఓ మన్సూర్ లతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాల అమలుకు ఎంతగానో కృషి చేసిన జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయి పరిశీలన, గ్రామసభలను విజయవంతంచేసిన మండల ప్రత్యేక అధికారులకు, వారి బృందాలకు, రెవెన్యూ విభాగం, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, డిప్యూటీ తహసీల్దార్లు, విద్యుత్, వైద్యారోగ్య, విద్య, ఎక్సైజ్, ఇలా వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులందరికీ ఉత్తమ ఉద్యోగి, ఉద్యోగినులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.అంతకుముందు టీపీస్జీవోస్, పశు సంవర్ధక ఫోరం, వ్యవసాయశాఖ వారి దైనందినలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, ఇతర వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగి కృష్ణకు ప్రశంసా పత్రం

నవతెలంగాణ-జనగామ



జిల్లా కలెక్టరేట్ సము దాయం రెవెన్యూ విభాగంలో ధరణి ఆపరేటర్గా పని చేస్తు న్న గాదెపాక కృష్ణ ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రం అందుకున్నారు. జిల్లాలో ఆయా శాఖలో పనిచేసే ఉత్తమ సేవలు అందించిన ఆలూరు ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందించనున్న ప్రశంస పత్రాలను గురువారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ రిజ్వానా షేక్ అందజేశారు. అందులో భాగంగా ధరణి విభాగంలో ఉత్తమ సేవలు అందించిన గారేపాక కృష్ణను కలెక్టర్ ప్రశంసించారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం



భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షెక్ చేతుల మీద ప్రశంసా పత్రాలని గురువారం అందజేశారు. తహసిల్దార్ పి.రవీందర్, ఎంపీడీవో జి.జలంధర్రెడ్డి, ఎంఈఓ పి.విష్ణుమూర్తి, ఏవో సిహెచ్.వెంకటేశ్వర్లు, ఎంపీవో ఎస్.రఘురామకష్ణ, ఏపిఎం శంకరయ్య, నెల్లుట్ల కార్యదర్శి శ్రీనివాస రెడ్డి, మోహన్, ఆఫీస్ సబార్డినేట్ ఎం.ప్రదీప్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

బూటకపు 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

నవతెలంగాణ-జఫర్ గడ్



బూటకపు 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం , ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ గురు వారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజే యడం జరిగింది. వారు మాట్లాడుతూ గాంధీ పేరు చెప్పుకొని గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలకు బుద్ధివచ్చేలా, ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, పెంతల రాజకుమార్, నజీర్, మారెపల్లి కరుణాకర్, సింగారపు శ్రీధర్, కొంత నగేష్, నలబోయిన రమేష్, ఇల్లందుల రాజు, సంతోష్ పాల్గొన్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా తరలిస్తున్న ఓ వ్యక్తిని గురువారం ఎక్సైజ్ శాఖ పోలీసులు పట్టుకున్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సీఐ భాస్కర్ రావు తెలిపిన వివరాల ప్రకారం చిల్పూర్ మండలం యాపలబోడు తండాకు చెందిన బానోత్ రమేష్ అనేవ్యక్తి ప్లాస్టిక్ బాటిళ్లలో గుడుంబా పట్టుకుని మల్కాపూర్కు వస్తుండగా అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా గుడుంబా లభ్యమైందని తెలిపారు. దీంతో రమేష్ ను అరెస్టుచేసి ద్విచక్రవాహనం, నాలుగు లీటర్ల గుడుంబా సీజ్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుధామాధురి, సిబ్బంది శ్రీనివాస్ దస్తగిరి, సలీం, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా రేషన్ బియ్యం కొన్న కఠిన చర్యలు

నవతెలంగాణ-కొడకండ్ల



చౌక ధరల దుకాణాల ద్వారా పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు అమ్ముకున్న వ్యాపారస్తులు కొన్న కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై చింత రాజు అన్నారు. గురువారం పెట్రోలింగ్ లో భాగంగా గిర్ని తండాలో ముందస్తు సమాచారం మేరకు ధారావత్ సురేష్ అక్రమంగా తన ఇంట్లో నిల్వ ఉంచిన మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని అమ్మినా కొన్న చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గురుకులాల్లో ప్రవేశ గడువు ఫిబ్రవరి 01

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2025 -26 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ గురుకులాల్లో చేరే విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు 2025, ఫిబ్రవరి 1వ తేదీ చివరి గడువుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం తెలిపారు. 2025, ఫిబ్రవరి 23వ తేదీన కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 నిర్వహిస్తున్నందున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ గురుకులాలలో చేరెందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుతో పాటు కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఒక ఫోటోతో దరఖాస్తుతో జతపరచాలన్నారు. జనరల్ గురుకులాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు 5వ తరగతి ప్రవేశాలకు ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో ఆరు నుండి తొమ్మిదవ తరగతిలో ఖాళీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తును **https://tgcet.cgg.gov.in** ద్వారా ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలన్నారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
5
శుక్రవారం జనవరి 31, 2024
www.navatelangana.com



గ్రామీణ వైద్యులు నిబంధనల ప్రకారమే చికిత్స చేయాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

ఆర్.ఎం.పి, పీఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు

ఆరోగ్యశాఖ నిబంధనల మేరకు గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని పాలకుర్తి నియోజకవర్గ సభ్యురాలు యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల శాఖ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవీంద్ర చారి, అనపురపు వెంకన్న, తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతు, మండల గౌరవ అధ్యక్షులు సింగారపు భీమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మనబోయిన యాకయ్య లతో కలిసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, తొర్రూరు ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని శాలువాతో సన్మానించి గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందించేలా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లడమే కాకుండా మీకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందించేలా కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు విశ్వనాథం, సోమయ్య, మదనాచారి, వేనమాల రవి, కమలాకర్‌రెడ్డి, మురళి, ఐలయ్య పాల్గొన్నారు.



ప్రభుత్వం హామీలను అమలు చేయాలి

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి లిబానోత్ సీతారాంనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి సీతారాం నాయక్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో మల్లు స్వ రాజ్యంనగర్‌లో మేకల వీరేష్ అధ్యక్షతన జరిగిన శాఖ సమావేశంలో సీతారాం నాయక్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రధానంగా ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అమలు చేసిన పథకాలు అరకొరకగా ఉన్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 6,000 ఇండ్లు మంజూరు చేసి పేదలందరికీ గృహవసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సంవత్సరంలోపు నెరవేరుస్తామని చెప్పి అధికారం వచ్చి సంవత్సర కాలం దాటినా పూర్తిస్థాయిలో అమలు చేయడంలేదని విమర్శించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి మేకల వీరేష్, షాజహాన్, వెంకన్న పాల్గొన్నారు.



యువత వ్యాపార రంగంలో రాణించాలి

-మాజీ వార్డు కౌన్సిలర్ ప్రగతి శ్రీపాల్‌రెడ్డి

-శ్రీ నవతేష్ చికెన్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ

యువత వ్యాపార రంగంలో రాణించాలని, దాంట్లో వస్తున్న లాభాల నష్టాలను ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మరిపెడ పట్టణంలో శ్రీ నవతేజ్ చికెన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు గురి కాకుండా స్వతంత్రంగా ఆర్థికంగా అభివృద్ధి కావడానికి బిజినెస్ రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. రానున్న కాలమంతా ఆర్థిక అసమానతలు ఉంటాయి కానీ ధైర్యంతో వాటిని ఎదుర్కోవాలని సూచించారు. అనవసరంగా డబ్బు ఖర్చు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ తగరం దయాకర్, రేస్ సతీష్‌రెడ్డి, అలవాల ఉపేందర్, వెంకటేశ్వర్లు, కర్నాకర్ రెడ్డి, సురేష్, సత్యనారాయణ, పరశురాములు, వీరబాబు, అయినాల వెంకన్న మంగమ్మ, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు సిబ్బంది కషి చేయాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మురళీధర్ ఆదేశించారు. స్పర్ష్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమము గురువారం నుండి ప్రారంభమై ఫిబ్రవరి 13వ తారీకు వరకు క్షేత్ర స్థాయి సిబ్బంది అన్ని గ్రామాల్లో ప్రజలకు కుష్టు వ్యాది పై అవగాహన సర్వే కొనసాగుతుందని అన్నారు. పట్టణంలోని పత్తిపాక రోడ్డులో గల ఐఎంఎ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇంటెగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ ట్రాకింగ్ రెండో బ్యాచ్ శిక్షణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పర్శ లేని మొద్దు బారిన మచ్చలు, రాగి వర్ణపు మచ్చలు గుర్తించినట్లైతే వారిని స్థానిక పిహెచ్ సి వైద్యుని వద్దకు పంపించి ఒక వేళ వ్యాధి నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స అందించాలన్నారు. మహాత్మ గాంధీ కలలు కన్న విధంగా భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత దేశ నిర్మాణంలో కషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, ట్రైనింగ్ డాక్టర్ సౌజన్య, బిజినెస్ మేనేజర్ ప్రశాంత్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ లవరం, వాల్య, నరసింహ స్వామి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఓబిలి శెట్టి రామకృష్ణ, డిఈఓ ఉమాకర్, అరుణ్, ఎల్ డి కంప్యూటర్ అరుణ్, శ్రీనివాస్, ఐలయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూరు : ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. గురువారం గాంధీ వర్ధంతి పురస్కరించుకుని గాంధీజి కుష్టు వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలను స్మరిస్తూ స్పర్శ్ లెప్రసి అవేర్నెస్ క్యాంపెయిన్‌ను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ ఈ కుష్టు వ్యాధి ముఖ్యంగా అవగాహనతోనే అరికట్ట వచ్చన్నారు.ఈ వ్యాధి లెప్రసీ వ్యాది మైక్రో బాక్టీరియాలేప్రీ అనే సూక్ష్మక్రిముల ద్వారా సంక్రమించే వ్యాధి అని అన్నారు.అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలన కోసం ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్‌రెడ్డి మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీరాజ్, డాక్టర్ మానస,డాక్టర్ నందన, డిప్యూటీ స్టాఫ్ ఎస్‌యు ఓ శ్రీరామ్, బాలాజీ, మంగమ్మ పి హెచ్చు యస్, సుందరి,సూపర్వైజర్లు కమల,మేరీ, శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మానవహారం

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీవర్ధంతి సందర్భంగా జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా పక్షోత్సవాలలో భాగంగా జాతీయ రహదారి పై ర్యాలీ నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో మానవహారం నేటి నుండి ఫిబ్రవరి 13వరకు జరిగే కుష్టు వ్యాధి సర్వే గురించి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి గ్రస్తులపై వివక్ష చూపబోమని ప్రతిజ్ఞ చేశారు. వైద్యాధికారి డాక్టర్ రవి మాట్లాడారు.కార్యక్రమంలో డాక్టర్ స్వామి,హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మీపల్లె దవాఖాన సిబ్బంది సాయి శ్రీ, సిరి, సతీష్, ఉపేంద్ర, సరిత, అఖిల, తరణి, ఏఎన్ఎం ఎస్ , హెల్త్ అసిస్టెంట్లు వీరయ్య ప్రవీణ్,ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవిలో మెరుగైన విద్యుత్ సరఫరాకు చర్యలు

ఓవర్ లోడ్ ట్రాన్స్‌ఫార్మర్లు 349 గుర్తింపు

సబ్ స్టేషన్‌లో కెపాసిటీ పెంపు

ఓవర్ లోడ్ ఫీడర్లపై మరమ్మతులు

విద్యుత్ నోడల్ అధికారి శ్రీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్



రాబోయే వేసవి కాలంలో వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యుత్ మోడల్ అధికారి డి శ్రీధర్ తెలిపారు. గురువారం మహబూబాబాద్‌లో సెక్షన్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. రాబోయే వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా రానున్న లోడ్‌కు గుర్తించి ముందుగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు నియంత్రికలు ట్రాన్స్ఫార్మర్స్,ప్రత్యామ్నాయ నియంత్రికలు ఏర్పాటు చేయాలన్నారు. ఓవర్లోడ్ ట్రాన్స్ఫార్మర్స్ మొత్తం 349.గుర్తించామని, మున్సిపల్ టౌన్స్ వారీగా అర్బన్ ఏరియాలో మహబూబాబాద్ టౌన్-30, డోర్నకల్‌టౌన్-22, తొర్రూరు-14, మరిపెడ-17, మండల్ వారీగా కేసముద్రం-13, గూడూరు-25, ఏనుగుర్తి-14, కొత్తగూడ-18 ,కురవి-39 ,సెరోలే-22, గార్ల -27, బయ్యారం కొత్తపేట-30, పెద్దవంగరా-21, చిన్నగూడూర్-18, దంతలపల్లి-21, నెల్లికుదురు-31, నర్సింహులపేట-22, రురల్ సెక్షన్స్ 55ఓవర్లో లోడ్ ట్రాన్స్ఫార్మర్లను గుర్తించినట్లు తెలిపారు. 93 ట్రాన్స్ఫార్మర్స్ ఫీల్డ్‌లో ఛార్జ్ చేసినట్టు తెలిపారు. మిగిలిన ట్రాన్స్ఫార్మర్స్‌కి సమ్మర్ ఆక్షన్ ప్లాన్ ప్రోగ్రాంలో భాగంగా ఫిబ్రవరి, మార్చ్‌నెలల్లో కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఓవర్లోడ్ ఫీడెర్స్ గుండ్రాతిమడుగు గుర్తించి, లోడ్ బిఫ్ర్యాట్ చేతం కొరకు ఎస్టిమేట్ ఐంది టెండర్ ప్రాసెస్‌లో ఉందన్నారు. 11 కెవి ఫీడెర్స్ మన్నెగూడెం, వేమునూర్‌లోడ్స్ బిఫ్రేకషన్ పనులు జరుగుతున్నాయని, సుబ్స్టేషన్స్‌లో ఓవర్లోడ్ గుర్తించి అదనంగా పవర్ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయటానికి తగిన ఎస్టిమేట్ చర్యలు తీసుకోవాలి అన్నారు. అయ్యగారిపల్లి 8, ఎల్లంపేట సుబ్స్టేషన్, జంగిలిగొండ, గుండ్రాతిమడుగు, తోడేళ్లగూడెం సుబ్స్టేషన్స్ పవర్ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ మీటింగ్‌లో, టెక్నికల్ ఇంజనీర్ పెద్దిరాజం విజయ్, మధుసూదన్, రాజ్యాలక్ష్మి ,అసిస్టెంట్ డివిషనల్ ఇంజనీర్ కమర్షియల్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలి

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి

నవతెలంగాణ-గూడూరు

కేజీబీవీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అన్నారు గురువారం మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూరిబా, ఆశ్రమ పాఠశాల బాలికలగూడూరు, జెడ్పిపిఎస్ బాలుర పాఠశాలల్లో సందర్శించారు. పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాయంకాలం టీఎస్ యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో చావ రవి మాట్లాడుతూ ఫిబ్రవరి 27న జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీలో ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్న టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థిగా నిలబడుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మరోసారి గెలిపించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఉన్న పిఆర్సిని మరియు డీఎలను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు దనసరి రమేష్, మల్కం వీరస్వామి, గూడూరు మండల అధ్యక్షులు దబ్బకట్ల రమేష్, సదరం దేవేందర్, ఎం రాజు, స్వామినాథన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ అవినీతిపై విచారణ జరపాలి

-వ్యకాస జిల్లా కార్యదర్శి అలవాల వీరయ్య

నవతెలంగాణ-మరిపెడ



మండలంలోని పలు గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్రమైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సోషల్ ఆడిట్ మండల సభలో వారు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకష్ణ, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్‌లతో కలిసి అలవాల వీరయ్య పాల్గొని మాట్లాడారు. నీలికుర్తి,ఎల్లంపేట, గ్రామాలలో పనులలో జరిగిన అవినీతి అక్రమాలపై గత 15రోజులుగా 2023 ఏప్రిల్ నుండి సంవత్సరం వరకు జరిగిన పనులపై అధికారులు సోషల్ ఆడిట్ నిర్వహించారని, వివిధ గ్రామాల్లో ఉదయం 11గంటలకు కూలీలు లేకుండా ఆడిట్ నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. నిలుకుర్తి గ్రామంలో ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునే వారి పేర్లను మాస్టర్‌లో హాజరులు వేసి 60పేర్ల మీద లక్షలాది రూపాయలను అక్రమంగా ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని ఆ గ్రామ సభలో తేలిందన్నారు. డబ్బులు తీసుకొని ఒకే కుటుంబానికి ఐదు జాబు కార్డు ఇప్పించాడని, జరిగిన ఆడిట్లో కొత్త జాబ్ కార్డు ఇప్పిస్తానని గ్రామంలో ప్రజల వద్ద ఒక్కొక్కరి దగ్గర 500రూపాయలు వసూళ్లు చేసి అక్రమాలకు పాల్పడినట్లు వీరయ్య ఆరోపించారు. గుండెపుడి గ్రామంలో ఉపాధి పనుల్లో పని చేసిన వారిని కాకుండా పని చేయుని వారికి మాస్టర్‌లో హాజరు వేసి డబ్బులు చెల్లిస్తున్నాడని విమర్శించారు. ఇలాంటి వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళనలు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, సిపిఐ మండల నాయకులు లబ్ధిదారులు గాద గాని సత్తయ్య ఆదిముల్లా ఉపేంద్ర, ఆదిముల రాములు ,తదితరులు పాల్గొన్నారు.



గైడెన్స్, కౌన్సిలింగ్‌లో ఉపాధ్యాయులకు శిక్షణ

నవతెలంగాణ-మహబూబాబాద్

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థులలో ఆత్మ స్థైర్యాన్ని నింపుటకు, భవిష్యత్‌లో ఉన్నంతంగా రూపుదిద్దుకొనుటకు అవసరమైన కౌన్సెలింగ్ ఎలా ఇవ్వాలనే అంశాలపై ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఏకశిలా ఏంజెల్స్ హైస్కూల్లో జిల్లా పరిషత్ ప్రభుత్వ టీజీఎంఎస్ కేజీబీవీ లకు చెందిన ఒక్కొక్క ఉపాధ్యాయునికి రెండు రోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈవో మాట్లాడుతూ, ఉపాధ్యాయులు అందరు శిక్షణ అనంతరం స్కూల్స్‌లో విద్యార్థులకు ఈ అంశాలను వివరిస్తూ వారిని మోటివేట్ చేయాలని పరీక్షలలో ధైర్యంగా రాసేలా వారికి అవగాహన కలుగజేయాలని సూచించినారు. విద్యార్థులలో కౌమార దశలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యల గురించి, వారికి ఎదురయ్యే అంక్సిటీ, స్ట్రెస్ మొదలగు అంశాల గురించి సైకాలజిస్ట్ ఉపాధ్యాయులు జీ పూర్ణ చందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పి మహేష్, క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్, డీఎస్ఓ బి అప్పారావు ఏసీజీఎం శ్రీరాములు ఎంఈఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షల్లో సీసీ కెమెరాలను వ్యతిరేకిస్తూ..

డీఐఈఓకు కళాశాలల యాజమాన్యం వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి నిర్ణయం ప్రకారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ప్రయోగ పరీక్షలు నిర్వహించాలని బోర్డు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మహబూబాబాద్ జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో మహబూబాబాద్లా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇచ్చినట్లు కళాశాల అసోసియేషన్ నాయకులు బిక్కి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో మొదటిసారిగా ఇంటర్మీడియట్లో విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. మూడేండ్లుగా ప్రభుత్వం ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్‌లు ఇవ్వకపోవడం వలల్ల ప్రవేట్ జూనియర్ కళాశాలలు ఆర్థికంగా దెబ్బతిని బిల్డింగ్‌లకు కిరాయి కూడా ఇచ్చుకోలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో సీసీ కెమెరాలు ఇంటర్ బోర్డు నిర్ణయించిన ప్రకారం ఏర్పాటు చేసుకోవాలంటే లక్షల్లో ఖర్చు అవుతుందన్నారు. తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు నిబంధనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ కళాశాల యాజమాన్యం వికాస్ జూనియర్ కాలేజీ నుండి బిక్కి వెంకటేశ్వర్లు, సమత జూనియర్ కాలేజీ నుండి రఘునాథరెడ్డి, నలంద జూనియర్ కళాశాల నుండి శ్రీపాల్‌రెడ్డి హర్ష వోకేషనల్ జూనియర్ కాలేజ్ నుంచి మల్లేశం, శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నుంచి మోజేష్, పులిపాటి ఒకేషనల్ జూనియర్ కళాశాల నుండి రామచంద్రయ్య, గౌతమి జూనియర్ కాలేజీ నుండి కరస్పాండెంట్ సంధ్యారాణి ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, ఠాగూర్ జూనియర్ కళాశాల నుండి మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు.



దాతల సహకారంతో మధ్యాహ్న భోజనం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం కోసం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కార్యక్రమం నిర్వహించారు. వేం ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తి శేషులు వేం పురుషోత్తంరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రం భవన నిర్మాణ కమిటీ కార్యదర్శి జ్ఞాపకార్థం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దూరప్రాంతాల నుండి కళాశాలకు హాజరయ్యే గిరిజన బాలికల విద్యాభివృద్ధి కోసం మధ్యాహ్న భోజన కార్యక్రమం కోసం 50వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి సహకారంతో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రముఖులు, ప్రజా సేవకులు తేరాల శ్రీనివాస్, తేరాల వీరభద్రం, పోలేపల్లి వెంకట్ రెడ్డి, పోలేపాక నాగరాజు డి. ప్రవీణ్ , మహమ్మద్ నవాజ్ అహ్మద్, షబ్బు కార్యక్రమం నిర్వహణకు సహకరించారు. విద్యార్థినీ విద్యార్థులు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్ తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న 3నెలల వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఈజీఎస్ సిబ్బంది వేతనాలను వెంటనే చెల్లించాలని ఈజీఎస్ సిబ్బంది కోరారు. గురువారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏపీవో మధుకు విజయ సిబ్బంది వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు మాసాలుగా వేతనాలు లేక కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధి పనుల పర్యవేక్షణ, ఇతర విధులతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలులోను పాల్గొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం పే స్కేలు అందించాలని, పెండింగ్ వేతనాలతో పాటు ఇంక్రిమెంట్లు అందించాలని కోరారు. చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నామని, తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో టీఏల సంఘం జిల్లా అధ్యక్షుడు కె. కృష్ణ, ఎఫ్ఏల సంఘం మండల అధ్యక్షుడు సతీ ష్, సిబ్బంది సుధాకర్, కిషన్, కృష్ణ, పద్మ, ఉమ, రజిత, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

-జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖాధికారి మధుసూదన్‌రాజు

నవతెలంగాణ-మరిపెడ



జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని, వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి (డిఆర్డిఓ) జి మధుసూదన్‌రాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం పిడి మధుసూదన రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో 48గ్రామాలు ఉండగా, అందులో 26గ్రామాల రివ్యూ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఏప్రిల్ నుండి 2024 మార్చి వరకు జరిగిన పనుల వివరాలపై సోషల్ ఆడిట్ నిర్వహించినట్లు తెలిపారు.గత వారం రోజుల నుండి మండలంలో సామాజిక తనిఖీ వృందాలు గ్రామాలు పర్యటించి పని జరిగిన ప్రదేశాన్ని సందర్శించి పనిని తనిఖీ చేసినట్లు వెల్లడించారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లక్ష్యాన్ని అనుకూలంగా పనులు జరగటం లేదని ఉపాధి కూలీల నుండి ఫిర్యాదులు రావడంపై ఆయన సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానికంగా ఉండని వారి పేర్లుతో మాస్టర్లు వేస్తున్నారని ఈ పద్ధతిని ఫీల్డ్ అసిస్టెంట్లు మార్చుకోవాలని హెచ్చరించారు. పని జరుగుతున్న ప్రదేశంలో మండల టెక్నికల్ సిబ్బంది ఎందుకు తనిఖీ చేయడం లేదని, ఒకవేళ చేసిన రికార్డులలో సంతకాలు ఉండటం లేదని వారిపై మండిపడ్డారు. పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించి పనిని పరిశీలించాలన్నారు. మొక్కలు నాటటం, పెంచటం కార్యదర్శులపై ఉందన్నారు. కొంతమంది ఫీల్డ్‌అసిస్టెంట్‌లపై కూలీల నుంచి నేరుగా ఫిర్యాదులు రావడంతో వారిపై విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అంబుడ్స్‌మాన్ అధికారి బెస్త ఆదాం, ఎంపీడీవో ధన్సింగ్ నాయక్, ఎంపీఓ డి సోమ్లా నాయక్, ఏపీవో ఎస్ మంగమ్మ, సామాజిక తనిఖీ ఏపీసీ అంజిగౌడ్, ఎస్ఆర్పీలు కొమురయ్య, చెన్నకేశవులు, డిఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్పీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

మహాత్మా గాంధీ వర్ధంతి

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో గాంధీ సెంటర్‌లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కిషన్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ సెక్రటరీ తమ్మిశెట్టి వెంకటపతి, మాజీ సర్పంచ్ రమేష్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మండ నాగరాజు, నాయకులు పగడాల శ్రీనివాస్, పోతుగంటి సుమన్, నూరం సుధాకర్ రెడ్డి, నాగరాజు, మధుకర్ రాజు, రాకేష్, షేక్ భాషా, షేక్‌బాషా, శ్రీధర్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిధిగా పత్రికలు పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా జర్నలిస్టు మిత్రులు పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోరారు. గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి సామంతుల శ్యాం, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) డైరీని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతోపాటు ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే వేరువేరుగా యూనియన్ డైరీని ఆవిష్కరించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని చేపట్టాలని ఎమ్మెల్యేకు జిల్లా యూనియన్ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలో భూపాలపల్లి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి, ప్రెస్ క్లబ్ నిర్మాణానికి రూ.35లక్షలు కేటాయించినట్టు చెప్పారు. నియోజకవర్గంలో ఇండ్ల స్థలాలు రాని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలలు కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాము, టెమ్జ్ అధ్యక్షులు సాంబయ్య, పూర్ణచందర్, రవి, సీనియర్ రిపోర్టర్ డాక్టర్ సమ్మయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సమ్మయ్యకు ఘన సన్మానం

జర్నలిస్ట్ టీవీ సమ్మయ్యగౌడ్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. కౌన్సిల్ మెంబర్ విజయ్, రాష్ట్రహెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాము, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందుతుడి అరెస్ట్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి కాశీంపల్లి గ్రామానికి చెందిన కందుల సురేష్ హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ గురువారం తెలిపారు. బాలాజీనగర్ కాసింపల్లి గ్రామానికి చెందిన కందుల సురేష్ ఈనెల 27న అనుమానస్పదంగా మృతి చెందగా అతని తల్లి సుగుణ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గత బుధవారం మృతుడి భార్య స్వప్న పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొంగిపోయి తన భర్త సురేష్ అక్రమ సంబంధంకు అడ్డువస్తున్నాడనే కారణంతో ఈ నెల 26న అతడు తినే ఆహారంలో విషం ఇచ్చి, ముఖంపై బొంతతో అదిమి చంపినట్టు నేరం ఒప్పుకుంది. ఆమెను బుధవారం జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు. అనంతరం దర్యాప్తులో భాగంగా కందుల స్వప్నతో అక్రమ సంబంధం కలిగివున్న జవహర్ నగర్‌కు చెందిన కుంట్ల స్వామి పథకం ప్రకారం సురేశ్ తినే అన్నంలో విషం కలుపేందుకు సహకరించారని తేలింది. గురువారం భూపాలపల్లి ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నిందితుడు కుంట్ల స్వామిని అదుపులోకి తీసుకొని విచారించగ నేరాన్ని ఒప్పుకోగా రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు.



పీహెచ్‌సీ, సబ్‌సెంటర్‌ను అధికారుల సందర్శన

నవతెలంగాణ- మహదేవపూర్

మహాదేవపూర్ మండలం అంబటిపల్లి పీహెచ్‌సీతోపాటు పంకెన సబ్‌సెంటర్‌ను గురువారం కేంద్ర పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ బృందం సభ్యులు డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ శ్రావణ్ కుమార్ సందర్శించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు, వివిధ రకాల జబ్బులకు అందిస్తున్న సేవలు, వసతులు, మందుల వివరాలను వైద్యాధికారిణి కళ్యాణిని, ఎంఎల్‌హెచ్ పి రఘురామన్, ఏఎన్ఎం, ఆశాలను అడిగి తెలుసుకున్నారు. రీసెర్చ్ చేసిన వివరాలను కేంద్రానికి పంపిస్తామని వారు తెలిపారు. వారి వెంట చిరంజీవి(డీపీఓ), మధుబాబు(డీడీఎం), భాశ్యా నాయక్ (ఎపిడమాలజిస్ట్), పీహెచ్‌సీ సిబ్బంది సోనాజీ(హెచ్ఈఓ), మషూక్ అలీ, లక్ష్మి(సూపర్వైజర్లు), సత్యనారాయణ(హెల్త్ అసిస్టెంట్), స్వప్న మరియా (స్టాఫ్ నర్సులు), చంద్రమోహన్(ల్యాబ్ టెక్నీషియన్), ఏఎన్ఎంలు సుజాత, స్వరూప రాణి, బ్యూలా శ్రీలత, ఫార్మసిస్ట్ లక్ష్మి, డాటా ఎంట్రీ ఆపరేటర్ సౌమ్య, ఆశాలు స్వప్న, సమ్మక్క పాల్గొన్నారు.



తుని తపోవన పీఠాధిపతికి ఆహ్వానం

నవతెలంగాణ-మహదేవపూర్

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 7 నుండి 9 వరకు కుంభాభిషేకం నిర్వహించనున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు, శ్రీ శంగేరి పీఠాధిపతుల ఆదేశాల మేరకు గురువారం దేవాదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ, యాదగిరి వేద పాఠశాల చైర్మన్ కుంభాభిషేకం మెంబర్ గోవింద హరి ఆధ్వర్యంలో కాళేశ్వరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్ మహేష్, ఉప ప్రధానార్చకులు పనకంటి పనింద్ర శర్మ ఏపీలోని తుని మఠం వెళ్లారు. తుని తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామిని కలిసి కుంభాభిషేకంకు రావాలని ఆహ్వానించారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం పీఠాధిపతులను దర్శించుకొని ఆశీస్సులు తీసుకున్నారు.

కేంద్ర మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-చిట్యాల

ప్రజా యుద్ధ నౌక గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్ అధ్వ ర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన గానంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్నారు. అమిత్ షా చెప్పులు మోసే బండి సంజయ్ విమర్శించడం హాస్యాస్పదమన్నారు. కేంద్రం స్పందించి కేంద్ర క్యాబినెట్ నుంచి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేసి గద్దర్‌కు పద్మశ్రీ అవా ర్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు బొమ్మ చంద్ర కిరణ్, గోల్కొండ నాగరాజు, అల్లంరాజు, మెరుగు వెంకటేష్, శ్రీకాంత్, సుమన్, రమణకుమార్, తదితరులు పాల్గొన్నారు.



రైతులతో సబ్ కలెక్టర్ సమావేశం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వీఐపీ పుష్కర ఘాట్ నుండి మెన్ ఘాట్ వరకు సరస్వతీ పుష్కరాలను పురస్కరించుకుని తాత్కాలిక రోడ్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈమేరు గురువారం మహాదేవపూర్ తహసీల్దార్ కార్యాలయంలో కాటారం సబ్ కలెక్టర్ మాయంకు సింగ్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశమయ్యారు. భూముల లీజ్ విషయమై, విఐపి ఘాట్ నుండి 108 లింగాల దేవాలయం వరకు రోడ్డు వెడల్పు కొరకు సంబంధిత రైతులతో చర్చిందచారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, కాళేశ్వరం గ్రామ కార్యదర్శి సత్యనారాయణ, కాళేశ్వరం గ్రామ రైతులు పాల్గొన్నారు.

420 హామీలు-420 రోజుల కాంగ్రెస్ మోసపూరిత పాలన



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి

నవతెలంగాణ -తాడ్వాయి

కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చి 420 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భ:గా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఇప్పటివరకు పూర్తి చేయనందుకు నిరసనగా గురువారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రాలు అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండగల మల్లయ్య పాల్గొని మాట్లాడారు. 2023 అసెంబ్లీ ఎన్నికలప్పుడు అమలుకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో బూటకపు హామీలను ఇచ్చిందని అన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి అమలు చేయడంలో విఫలమైందని మండిపడ్డారు. బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు దొడ్డి మోహన్‌రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ, మాజీ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ, మాజీ కోఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, సాయిరి లక్ష్మీనరసయ్య, బ్యాగులు రంగు సత్యం సయ్యద్ హుస్సేన్, యూత్ నాయకులు దిడ్డి రంజిత్, తడక హరీష్, తుమ్మల రాజేందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బందుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతున్న నేపథ్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మండల యూత్ అధ్యక్షుడు యండి అలీమ్ ఖాన్, మాజీ జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్,బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కూరతోట రాకేష్ టౌన్ యూత్ అధ్యక్షుడు రెవెళ్లి రాజశేఖర్, ఎడపల్లి మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బాపు రావు, యూత్ మండల సెక్రటరీ చిలుక రమేష్, బీఆర్ఎస్ మండల నాయకులు గట్టయ్య, కడారి రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



మతోన్మాదానికి మహాత్ముడు బలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్

నవతెలంగాణ - ములుగు



స్వాతంత్ర్య పోరాటంలో స్వాతంత్ర అనంతరం మత సామరస్యం కోసం, హిందూ ముస్లిం ఐక్యత కోసం దేశాన్ని సమైక్యంగా నిలపడం కోసం మతోన్మాదుల చేతిలో మహాత్మాగాంధీ అసువులు బాశారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా డీవైఎఫ్ఐ, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత జాతీయోద్యమ సంఘటిత శక్తిగా స్వాతంత్రం కోసం ప్రజలందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చారన్నారు. గాంధీ పోరాటం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉందన్నారు. కానీ, భారతదేశంలో పాలిస్తున్న ప్రభుత్వం మాత్రం ఆయనను కీర్తిస్తూనే మరోవైపు గాంధీని చంపిన గాడ్సేను పూజిస్తున్నారని అన్నారు. దీనిని ప్రజలు గమనించి గాంధీ స్ఫూర్తితో ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కలువల రవీందర్, కెవిపిఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు ఎల్ ముత్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.



కుష్టు రహిత ములుగు జిల్లాగా మార్చాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

నవతెలంగాణ - ములుగు

గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి కుష్టు రహిత ములుగు జిల్లాగా మార్చాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ గోపాల్‌రావు అన్నారు. గురువారం ములుగు జిల్లా ప్రధాన ఆస్పత్రి వద్ద స్పర్శ్ లెప్రసీ అవగాహన ఉద్యమ కార్యక్రమ ర్యాలీని జెండా ఊపి ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహాత్మా గాంధీ కుష్టు వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలకు గుర్తుగా నేడు మహాత్మా గాంధీ వర్ధంతిని కుష్టు వ్యాధి నివారణ దినంగా పాటిస్తున్నామని చెప్పారు. గ్రామ సభలో కుష్టు వ్యాధి రహిత సమాజ ఏర్పాటుకు ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు. కుష్టి వ్యాధి వంశపార్యం పరంగా వచ్చే వ్యాధి కాదని అన్నారు. ముందస్తు గుర్తించి మల్టీ డ్రగ్ తెరపి ద్వారా కుష్టును నయం చేయవచ్చని తెలిపారు. జిల్లా లెప్రసీ నియంత్రణాధికారి డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా గ్రామ సభలు నిర్వహించి లెప్రసీ పట్ల అవగాహన కల్పించాలన్నారు. 30వ తేదీ జనవరి నుండి 13 ఫిబ్రవరి వరకు ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శన చేపట్టి అనుమానితులున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకు పంపించి, వ్యాధి గ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని అన్నారు. డెమో సంపత్, డీపీ ఏమో ఓ సాంబయ్య, సంజీవరావు, పర్యవేక్షకులు దేవేందర్, నిర్మలా మేరీ, దెవమ్మ, కమల పుష్పకుమారీ, మేరీ, రాయినిగూడెం ఆరోగ్య కేంద్రం సిబ్బంది, వెంకటాపురం సిబ్బంది పాల్గొన్నారు.



హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-రేగొండ


420 హామీలతో ఏర్పడి 420 రోజులు గడుస్తున్న కాం గ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవే ర్చడంలో విఫలమైందని భూపా లపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెం కటరమణరెడ్డి అన్నారు. గురువా రం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్ముడికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైం దని అన్నారు. మండలంలో ఒక్క గ్రామానికి కూడా రైతు భరోసా డబ్బులు వేసిన దాఖలాలు లేవన్నారు. బీఆర్ఎస్ హయాంలో డీబీఎం 38 ద్వారా రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందించామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో అమలు నెరవేర్చకపోతే రానున్న రోజుల్లో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, టౌన్ అధ్యక్షులు కొలెపాక బిక్షపతి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపరెడ్డి, నాయకులు మాదాడి కర్ణాకర్ రెడ్డి, రూపిరెడ్డి చంద్రారెడ్డి, పసుల రత్నాకర్, భద్రయ్య, సమ్మయ్య, చంద్రకర్ రెడ్డి, లింగారెడ్డి, రాజేశ్వరరావు, సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గాంధీకి నివాళి

ములుగు : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్రం అందించిన మహానుభావుల్లో మహాత్మా గాంధీ కీలకపాత్ర వహించారు. అని ఆయన యొక్క త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కొమురవెల్లి రమేష్, మండలాధ్యక్షుడు కొమురవెల్లి సతీష్ కుమార్, భాజపా జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, సభ్యులు గర్రిపెల్లి దేవేందర్, గంప సృజన్‌కుమార్ పాల్గొన్నారు.

వాసవి క్లబ్,వైశ్య సంఘం ఆధ్వర్యంలో...

మల్హర్‌రావు : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని మండల కేంద్రమైన తాడిచెర్లలో వాసవి క్లబ్,వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ముందున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిన్నారులకు, పేదలకు పండ్లు,స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘము అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు, రేపాల దనేంజయులు, హరీష్,కుక్కడపు అశోక్, సత్యనారాయణ, కోడీమ్యాల భాస్కర్,యంసాని రమేష్,రాజు,ఓల్లాల నాగరాజు,రమేష్,కాంగ్రెస్ నాయకుడు బండి స్వామి,ప్రజలు పాల్గొన్నారు.



మానసిక, శారీరక రుగ్మతలకు ధ్యానం..

హార్ట్ ఫుల్ నెస్ జోనల్ కోఆర్డినేటర్ రమణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రతి మనిషి వివిధ రకాల ఆలోచనలతో నిత్యం సతమతమవుతారని, వాటి ద్వారా మానసిక శారీరక రుగ్మతలు తయారవుతాయని, వాటిని పారదోలేందుకు యోగా, ధ్యానం దివ్య ఔషధంగా పనిచేస్తాయని హార్ట్ ఫుల్ నెస్ జోనల్ కోఆర్డినేటర్ తీగల వెంకటరమణ అన్నారు. మండలంలోని తాడిచెర్ల గ్రామంలో మూడు రోజులపాటు ఉచిత యోగ శిక్షణ తరగతులు జిల్లా కోఆర్డినేటర్ చెరుకుపల్లి రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. వెంకటరమణ హాజరై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నోడల్ కో ఆర్డినేటర్ బొంగాని లక్ష్మణ్, భూపాలపల్లి సెంటర్ కోఆర్డినేటర్ చెరుకుపల్లి మాధవి, సాధకులు విష్ణు, అరుణ్, గంగాధరచారి, మాధవరెడ్డి, నరేష్, శ్రీనివాస్, సమ్మయ్య ,మిత్రా పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ సభ

విజయవంతం చేయాలి : సురేందర్

నవతెలంగాణ-చిట్యాల

ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్ర మంను విజయవంతం చేయాలని నంది అవార్డు గ్రహీత, సినీ గేయ రచయిత మిట్టపెల్లి సురేందర్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నేరెళ్ల ఓదెలు, మండల అధ్యక్షులు దొడ్డి శంకర్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఏబిసిడి వర్గీకరణ కోసం లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమనికి అందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ అధ్యక్షులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు పుట్ట బిక్షపతి , ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కటుకూరి మొగలి, జిల్లా నాయకులు జేరిపోతుల ఓదెలు, జిల్లా కళాబృందం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, జిల్లా జానపద గేయ రచయిత నరేష్, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : ఏబీసీడీ వర్గీకరణ కోసం ఫిబ్రవరి 7న హైదరా బాదులో జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమం సభకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల నాయకులు అందరూ అధిక సంఖ్యలో తరలొచ్చి విజయవంతం చేయాలని నంది అవార్డు గ్రహీత, సినీ గేయ రచయిత మిట్టపెల్లి సురేందర్ కోరారు. గురువారం టేకుమట్ల మండల కేంద్రంలో రేణిగుంట శంకర్ మాదిగ, మచ్చ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. జాతీయ అధ్య క్షులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్, అల్వాల శ్రీనివాస్ పటేల్, మిట్టపల్లి మిత్రమండలి అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణిగుంట్ల శంకర్‌మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ,ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మత్స శ్రీకాంత్ మాదిగ, డప్పు సత్య, కుమ్మరి రాజేందర్, మిట్టపల్లి బాలు, వాసాల రవి, తదితరులు పాల్గొన్నారు.

'లక్ష డప్పులు-వేల గొంతుకలు' జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న రాష్ట్ర రాజధానిలో నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సంఘం తెలంగాణ యూనివర్సిటీల రాష్ట్ర కార్య దర్శిపుల్ల శ్రీనివాస్, కళాకారుల సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ మిట్టపల్లి సురేందర్ మాదిగ, పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లక్ష డప్పులు వేల గొంతుకలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు భిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్య దర్శి ఏకు శంకర్, మాదిగ డప్పు కళాకారుల సంఘం హనుమకొండ జిల్లా నాయకులు కోకిల రవి, నాయకులు రాజేందర్, కట్ల శ్రీనివాస్, ఇనుగాల అనిల్, బుర్ర సాగర్, అందే కుమార్, మంగళపల్లి శ్రీనివాస్, నిమ్మల వెంకటేష్, ఇనుముల క ష?, క్యాతరాజు రమేష్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్ళను లండన్ దేశస్థుడు సందర్శన

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను గురువారం లండన్ దేశస్థుడు రోజ్ మెల్విన్ సందర్శించారు. ఆయన కాకతీ యుల ఆలయాలపై పరిశోధన చేస్తూ హనుమకొండ వేయి స్తంభాల గుడి, ఫోర్ట్ వరంగల్ రామప్ప దేవాలయంతో పాటు గణపురం కోటగుళ్లను సందర్శించి వాటి చరిత్రను తెలుసుకున్నారు. కాకతీయుల శిల్ప సంపద అద్భుతం అని కొనియా డారు. ఆయన వెంట పురావస్తు శాఖ అసిస్టెంట్ ప్రమోషన్ అధికారి, డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పురావ స్తుశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్ ఉన్నారు.





లక్ష్యాలు సాధించకుంటే కఠిన చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాల్ రావు

నవతెలంగాణ - ములుగు

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించని ఆరోగ్య సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాల్ రావు హెచ్చరించారు. గురువారం ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మం దిరంలో జిల్లాలోని పీహెచ్‌సీ వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, సూపర్వైజర్స్,ఆరోగ్య కార్యకర్తలకు సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను, సమయపాలనతో అందించాలని కోరారు. ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అబార్షన్లు ఎక్కువ సంఖ్యలో నమోదు అయితే వాటిపై సమీక్షించి ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. జాతీయ క్షయ నివారణ కార్యక్రమంలో ప్రతి ఆశ పది తెమడ పరీక్షలను క్యాంపునకు తీసుకొని రావాలని అన్నారు. టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సను అందించాలన్నారు. అలాగే గర్భిణుల నమోదు పెంచి పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని కోరారు. జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, డెమో సంపత్, ఏఎంఓ దుర్గారావు, ఎన్సిడి కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, మాత సంరక్షణ, న్యూట్రిషన్ మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, ఎస్ఓ స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.

కాసిందేవిపేట వాసి సురేష్ ప్రతిభ

జావలిన్ త్రో, డిస్కస్‌త్రోలో రెండు బంగారు పతకాలు

షాట్ పుట్‌లో ఒక వెండి పతకం

నవతెలంగాణ - ములుగు

హైదరాబాద్ గచ్చిబౌలిలో జనవరి 28న జరిగిన తెలంగాణ 7వ రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్‌లో ములుగు జిల్లా కాసిందేవిపేట గ్రామానికి చెందిన యాటల సురేష్ ప్రతిభ చాటాడు. జావలిన్ త్రో, డిస్కస్ త్రో లో రెండు బంగారు పతకాలు, షాట్ పుట్ లో ఒక వెండి పతకం సాధించాడు. ఫిబ్రవరి నెలలో చెన్నై లో జరగబోయే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు. అనంతరం మెరిట్ సర్టిఫికెట్, పతకాలతో తెలంగాణ పారా అథ్లెటిక్స్ జనరల్ సెక్రటరీ అభినందించారు. అలాగే గ్రామస్తులు ఆయనను అభినందించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | జనవరి 31, 2025 | www.navatelangana.com

విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలి



నవతెలంగాణ-పాలకుర్తి

గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థినిలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడే విద్యార్థుల తల్లిదండ్రులకు, గురువులకు సార్థకత ఉంటుందని గూడూరు గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్ అన్నారు. గురువారం గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువజన శాఖ అధికారి చింతా అన్వేష్, సూపరిండెండెంట్ బానోతు దేవి లల్ ఆదేశాల మేరకు విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న తో కలిసి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సాధించడంలో గాంధీజీ అగ్రగన్యుడని అన్నారు. గాంధీజీ స్ఫూర్తితో విద్యార్థిని విద్యార్థులు విద్యలో రాణించాలన్నారు. దేశ ప్రజలను అహింసా మార్గాన్ని ఎంచుకొని ఏకతాటిపై నడిపించిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల పిఈటి మాచర్ల సుస్మిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు జీవో 31 ప్రకారం ప్రాథమిక సౌకర్యాలు

జిల్లా రెవెన్యూ అధికారి వైవీ.గణేష్



నవతెలంగాణ-సుబేదారి

దివ్యాంగులకు జీవో 31 ప్రకారం ప్రాథమిక సౌకర్యాలు అని జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ అన్నారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు కల్పించబడిన 2016 చట్టంపై అవగాహన కల్పించేందుకు ప్రతి కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం కోసం కషి చేయడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్ అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో స్త్రీ, శిశు, వయోవద్ధులు, వికలాంగుల శాఖ, వైద్య ఆరోగ్య, విద్యా, రెవెన్యూ శాఖల అధికారులతో దివ్యాంగుల హక్కుల పరిక్షణకు చేపట్టిన చర్యలపై అజెండా వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పూర్తిచేయడం జరుగుతుందని, వికలాంగుల సంఘం కోరిన విషయాలను పై అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. జీవో31 ప్రకారం ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు, 60 శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులు ఎన్నిక వీధుల నుండి మినహాయింపుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖలో ఉపాధ్యాయ బదిలీలలో నిబంధనల మేరకు సదరం సర్టిఫికెట్ల ఆధారంగా ప్రాధాన్యత కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమేష్ రాథోడ్, డి డబ్ల్యు ఓ జయంతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజేష్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన నాసం రాజేష్ ఉస్మానియా యూనివర్సిటీలో కెమిస్ట్రీ పూర్తి చేసి పిహెచ్‌డీ పట్టా పొందిన రాజేష్‌ను విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని గూడూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, లైన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య లు అన్నారు. గురువారం మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో రాజేష్ ను గ్రామస్తులతోపాటు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. గూడూరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన రాజేష్ ఉన్నత చదువులు చదివి పిహెచ్డి పట్టా పొందడం గూడూరు ఉన్నత పాఠశాలకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజుమ్ ఫాతిమా, రమేష్ బాబు, దయాకర్ రెడ్డి, చంద్రమోహన్, మధుకర్,రవీందర్, యాకయ్య, శ్రీనివాసరావు, శ్రీనివాస్, నజీమా, రోజా రాణి, సులోచన, పద్మ పాల్గొన్నారు.

నేటి తరాలకు గాంధీ స్ఫూర్తిదాయకం



నవతెలంగాణ-పాలకుర్తి

అహింస మార్గాన్ని ఎంచుకొని భారత స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొన్న మహాత్మా గాంధీ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అమ్లాట్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ ఆవరణలో గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గెలగాని కుమారస్వామి గౌడ్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ తో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి దేశానికి స్వాతంత్రం సాధించేందుకు ఉద్యమించిన నాయకులలో గాంధీజీ అగ్రగన్యుడని కొనియాడారు. మహాత్ముడిగా, జాతిపితగా గాంధీజీని దేశ ప్రజలు గౌరవిస్తారు అన్నారు.

గాంధీ నమ్మే సిద్ధాంతమని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం గాంధీజీ ఆయుధమని తెలిపారు. అదే స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్,పాలకుర్తి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నలమాస రమేష్ గౌడ్, పెనుగొండ రమేష్, మండల నాయకులు ఎండి సలీం, శైలేంద్ర సంపత్ యాదవ్, మామిండ్ల నరేందర్, కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, గాదపాక ఎల్లయ్య, అనుబంధ సంఘాల అధ్యక్షులు అధ్యక్షులు గాదేపాక భాస్కర్, బైకానీ ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కౌమారదశ నుండే విలువలతో కూడిన విద్యనందించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-ధర్మసాగర్

పాఠశాల విద్యార్థులకు కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా కుటుంబ సభ్యుల మధ్య అనుసంధానం పెరిగి కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావణ్య అన్నారు. సంస్కార వికాస శిక్షణ, పేరెంట్స్ అండ్ గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవ సందర్భం గా గురువారం ఓరుగల్లు గ్రామర్ ప్లాటినం కౌన్సిల్ విద్యారణ్యపురి వారిచే మండలంలోని పెద్దపెండ్యాలలో జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు, సజనాత్మక విద్యను అభ్యసించడం ద్వారా సజనాత్మక శక్తి పెంపొందించడం జరుగుతుందని అన్నారు. కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్య సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, వయోవృద్ధుల సంరక్షణ విద్యార్థులను, సన్మార్గంలో ప్రేరేపించడం ద్వారా కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తద్వారావారికి మానసికఉల్లాసంతో పాటు దేహ దారుఢ్యం పెంపొందుతుందన్నారు. తరచూ తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం ద్వారా కుటుంబ వ్యవస్థ వల్ల ప్రయోజనాలు తెలియజేయడం, విద్యార్థుల మనోభావాలను అర్థం చేసుకొని వారికి అర్థమయ్యే రీతిలో తెలియచేయడం జరుగుతుందని పిల్లలు ఆనెలలో చేసిన మంచి పనులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఎంతైనా అవసరమన్నారు. విద్యార్థుల మనోభా వాలను ఉపాధ్యాయులకు తెలియజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గత సంవత్సరం ఎస్ఎస్‌సి విద్యార్థులు మంచి మార్కులతో 100శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, అదేవిధంగా ఈ సంవత్సరం విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతో పాటు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వారి అభీష్టం మేరకు ఆయా రంగాల్లో శిక్షణ పొంది ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, నోట్‌బుక్స్ జిల్లా కలెక్టర్ అందజేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న బోజనంను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి వాసంతి, జిల్లా వెల్ఫేర్ అధికారి జయంతి, సీఎంవో సుదర్శన్ రెడ్డి, ఎన్జీవో రామదాస్, కే. దామోదర్, యుగంధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ లో గురువారం రోటరీ క్లబ్ అఫ్ హనంకొండ,హెల్త్ ప్లస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఉచిత క్యాంప్ నిర్వహించడం జరిగినది రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ షారు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరైన పోషకాహారం తీసుకోకపోవడం, పని ఒత్తిడి, ఆలసట, మానసిక సమస్యల కారణంగా మహిళలను ఇటీవల కాలంలో అనేక ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయని, ప్రధానంగా గైనిక్ సమస్యలతో ఎక్కువ మంది బాధపడుతున్నారు. స్త్రీలలో వచ్చే గైనిక్ సమస్య లు బట్టి టెస్టులు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి గైనకాలజిస్ట్ డాక్టర్ అమితాఅల్గోజు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పంచడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా జనవరి మాసాన్ని గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అవగాహన మాసంగా నిర్వహిస్తున్నారన్నారు. మహిళల్లో క్యాన్సర్ అనగానే ముందుగా గుర్తొచ్చేది రొమ్ము క్యాన్సరే. ఆ తర్వాత సర్వైకల్ క్యాన్సర్ నిజానికి, గర్భాశయ క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్‌గా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. ఇక మన దేశంలో అత్యధికంగా వెలుగు చూస్తోన్న క్యాన్సర్‌లలో సర్వైకల్ క్యాన్సర్ రెండో స్థానంలో ఉంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వచ్చే ఈ క్యాన్సర్ 15 నుంచి 44 ఏళ్ల మహిళల్లో అధికంగా కనిపిస్తోందని అన్నారు.ఈ వైరస్‌ను గుర్తించి నివారించకపోతే ఇది గర్భాశయ క్యాన్సర్‌కు దారి తీస్తుంది. అదేసరైన సమయంలో దీన్ని గుర్తిస్తే గర్భాశయ క్యాన్సర్‌ను సులభంగా నివారించవచ్చునని మహిళలందరికీ అవగాహన కల్పించడం జరిగినదని, మహిళలందరికీ ఉచితముగా టెస్టులు చేయించి మందులు ఇవ్వడం జరిగినదని అన్నారు.ఈ కార్యక్రమానికి స్వామి, సదానందనం రోటరీ క్లబ్ సభ్యులు మాదాల సతీష్, చారి, వేణు, కుమార్, కార్తీక్, సతీష్, ఆర్ పి లు విజయ లక్ష్మి, జ్యోతి,శ్రీలత, శతి, తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్నవారికి అందుబాటులో ఉంటా

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఆరోగ్యపరమైన సమస్యలతో బాధపడేవారికి ఎమ్మెల్యేగా నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన మేడారపు సత్యనారాయణ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న క్రమంలో మెరుగైన చికిత్స కోసం స్థానిక నాయకులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్ చొరవతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి దష్టికి తీసుకెళ్లగా, సీఎం సహాయనిధి ద్వారా రూ. 2లక్షల 25వేల విలువైన ఎల్ఓసి బాధితుడి కుమారుడు గణేష్ కు ఎమ్మెల్యే అందజేశారు. నియోజక వర్గ ప్రజలకు ఏఆపదవచ్చినా తనను సంప్రదించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో గాంధీ వర్ధంతి



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర పోరాటానికి గాంధీ అనుసరించిన మార్గాలు నేడు యువత అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఐ ని కలిసిన మార్కెట్ ఛైర్మన్, కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సీఐ శ్రీనివాస్‌ను నెక్కొండ మార్కెట్ ఛైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రామాలయ కమిటీ ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి రఘు, సాయిక్రిష్ణ, చెన్నకేశవులు, సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమేష్‌యాదవ్, మండల యూత్ అధ్యక్షులు ప్రశాంత్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు సీఐని కలిసారు.





చిన్నపిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

- జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజమణి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఐదేండ్లలోపు పిల్లలను అంగన్వాడిలో చేర్పించాలని వరంగల్ జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజమణి కోరారు. గురువారం పైడిపల్లి సెక్టర్ అంగన్వాడిలో ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫార్మ్ పంపిణీ కార్యక్రమానికి రాజమణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్కూల్ ఎడ్యుకేషన్ ఐసిడిఎస్ వారు విద్యార్థులకు న్యూ కరికులం ప్రకారం ప్రీస్కూల్ యాక్టివిటీస్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఐదేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీలో చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో వరంగల్ ప్రాజెక్టు సిడిపిఓ విద్య, సూపర్వైజర్ లావణ్య, ఏం చెప్పినారు అడిగితే అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలోకి పూర్వ కార్యకర్తలు తిరిగి రావాలి

నియోజకవర్గ ఇన్చార్జి చాడ మరియా సురేఖ

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలుగుదేశం పార్టీలో ఎంతోమంది కార్యకర్తలు నాయకులయ్యారని ఎమ్మెల్యేలు, మంత్రులు తెలంగాణలో పని చేశారని తెలుగుదేశం వైపే గ్రామాల్లో ప్రజలు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారని తిరిగి టిడిపిలోకి పూర్వ వైభవం రావడం ఖాయమని నియోజకవర్గ ఇన్చార్జి చాడా మరియా సురేఖ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పర్యటించి ఆమె మాట్లాడారు. కార్యకర్తలు పలు గ్రామాలలోని నాయకులు వివిధ పార్టీలకు వెళ్లినప్పటికీ పూర్వ నాయకులను కలిసి తిరిగి టిడిపిలోకి స్వాగతిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో టీడీపీ పార్టీ బలోపేతం చేసేందుకు నిత్యం ప్రజలను కలుస్తున్నట్లు చెప్పారు. గ్రామ మండల కమిటీ సభ్యత్వం వల్ల తెలుగుదేశం పార్టీని మరింత ముందుకు వెళుతుందని స్థానిక సంస్థల ఎన్నికల పోటీ విధి విధానాలపై చర్చ జరగాలని నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణలో తెలుగుదేశం జెండా ఎగురవేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు ఆరూరి కుమారస్వామి పాల్గొన్నారు.



దేవేందర్‌రావుకు పలువురు నేతల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

కిసాన్ కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు అత్త గుండారపు అమతమ్మ ఇటీవల మరణించగా మండలం లోని శ్రీ నగర్ ఎం ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆమె దశదిన కర్మకు గురువారం స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద నాగేశ్వరరావు, ఆర్డిఎఫ్ విద్యాసంస్థల అధినేత ఎర్రబెల్లి రామ్మోహన్ రావు తదితరులు హాజరై గుండారపు అమతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నిమ్మానిశేఖర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,వరంగల్ జిల్లా ఓబీసీ చైర్ పర్సన్ ఓర్సు తిరుపతి, బిజెపి మండల నాయకులు తొర్రి లక్ష్మణ్ యాదవ్ పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు చల్లా పరామర్శ

నవతెలంగాణ-సంగెం

మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కందగట్ల నరహరి తల్లి కందగట్ల లక్ష్మీ గురువారం మృచెందగా ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మండల కేంద్రానికి చెందిన కోడూరు సదయ్య కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పరకాల మాజీ ఎమ్మెల్యేచల్లా ధర్మారెడ్డి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఖానాపురం

యాక్సిడెంట్ కేసులో కాంప్రమైజ్ కావాలని లేని తరుణంలో తమ కుటుంబాన్ని తుది ముట్టిస్తామనే బెదిరింపులకు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రాగంపేట గ్రామంలో చోటుచేసుకుంది.



స్థానిక ఎస్సై సిహెచ్ రఘుపతి, స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. కొయ్యేడి కృష్ణ (35) వత్తిరీత్యా గీత కార్మికుడు. రాగంపేట నివాసి. కాగా గత దసరా పండుగ సమయంలో మండల కేంద్రంలో రహదారిపై వెళ్తుండగా ద్విచక్ర వాహనంతో ఎదుటివారిని ఢీకొనగా సంబంధిత వ్యక్తి దుర్మరణం చెందినట్లు తెలిపారు. అనంతరం పెద్దమనుషుల సమక్షంలో తీర్మానం చేసి మూడు లక్షల రూపాయలు బాధిత కుటుంబానికి అందించేలా తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. పంచాయతీ అనంతరం ఇరువురు మధ్య పెద్దమనిషిగా వ్యవహరించిన వ్యక్తికి సంబంధిత వ్యక్తి లక్ష రూపాయలు అందించారు. సదరు వ్యక్తి బాధిత కుటుంబానికి అందించకపోవడంతో సమస్య పెద్దదైనట్లు వారు తెలిపారు. ఇదే తరుణంలో బాధిత కుటుంబానికి సంబంధించిన వ్యక్తులు బుధవారం గీత కార్మికుడి కల్లు మడువ వద్దకు చేరుకొని భయభ్రాంతులకు గురిచేస్తూ కాంప్రమైజ్ కావాలని రూ.10లక్షలు బాధిత కుటుంబాలకి అందించాలని బెదిరింపులకు గురి చేశారు. భయభ్రాంతులకు గురైన బాధిత వ్యక్తి కృష్ణ ఇంటికి చేరుకొని ఎవరూ లేని సమయంలో గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు వారు తెలిపారు. గమనించిన స్థానికులు నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతూ గత రాత్రి మరణించినట్లు డాక్టర్లు ధ్రువీకరించినట్లు వారు తెలిపారు. బెదిరింపులకు గురిచేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నూతన ఉపాధ్యాయులకు అందని జీతాలు !

వేతనాల కోసం ఎదురుచూపులు

ఆర్థిక ఇబ్బందులతో సతమతం

నవతెలంగాణ-వరంగల్

ఇటీవల వరంగల్ జిల్లాలో 2024డీఎస్సీ ద్వారా కొత్తగా నియామకమైన సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు ఆయా మండలాల్లోని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఉపాధ్యాయులు నియామకమైన తేదీ నుండి దాదాపు నాలుగు నెలలు కావస్తున్న జిల్లాలోని అన్ని మండలాలలో కొత్తగా నియామకాలైన ఉపాధ్యాయులకు జీతాలు వచ్చినప్పటికీ జిల్లాకు సమీప మండలాలైన ఖిలా వరంగల్, సంగెం,వరంగల్ సిటీలో కొన్ని స్కూల్లో నియామకం అయిన సుమారు ఇరవై మంది ఉపాధ్యాయులకు నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ జీతాలు రాలేదు సదురు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జీతాల బిల్లులు చేసి సంబంధిత జిల్లా ట్రెజరీ కార్యాలయం పంపించినప్పటికీ జిల్లా సమీప మండలాల్లోని సంగెం ఖిలావరంగల్ మండలంలో నియామకం అయిన ఉపాధ్యాయులకు నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ జీతాలు రాకపోవడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొన్నాయి. ఇప్పుడు వస్తాయి, అప్పుడు వస్తాయి అంటూ చెప్పే సమాధానాలే వారికి ఆశాజనకంగా అనిపిస్తున్నాయి. జిల్లాలో అన్ని మండలాలకు నియామకమైన కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు నెలసరి వేతనాలు అందినప్పటికీ మరి ఈ మండలానికి వచ్చినఉపాధ్యాయులకు ఎందుకు జీతాలు అందలేకపోతున్నాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఎదీఏమైనా తమకు వేతనాలు ఎప్పుడు వస్తాయని సంగెం,



ఖిలా వరంగల్, వరంగల్ మండలాల్లో కొత్తగా నియామకం అయిన ఉపాధ్యాయులు వేతనాల కోసం ఎదురుచూ స్తున్నారు. ఈ విషయమై సంబంధిత రాష్ట్ర ట్రెజరీ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే

త్వరితగతిన అందించేందుకు ప్రయత్నిస్తాం : క్రిష్ణ యాదవ్ (ఎస్‌టీఓ వరంగల్)

వరంగల్ జిల్లాలోని సంగెం, ఖీల వరంగల్, వరంగల్ సిటీ లోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల నూతనంగా నియామకమైన ఉపాధ్యాయుల వేతనాలు జమ కావలసి ఉంది. కారణాలు ఏవైనా అతి త్వరలో సంబంధిత ఉపాధ్యాయులకు కూడా వేతనాలు వచ్చేలా రాష్ట్ర ట్రెజరీ అధికారులతో సంప్రదించి వచ్చేటట్లు ప్రయత్నం చేస్తాం.

కులగణనతో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ-నర్సంపేట

కులగణనతో బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మేరు సంఘం భవన్‌లో శేర్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన బీసీ హక్కుల సాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ 1931లో బ్రిటీషు ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పించి స్వాతంత్ర్యం తర్వాత 50 యేండ్లు పాలించిన కాంగ్రెస్, బీసీ ప్రధానిగా చెబుకుంటున్న మోడీ, బీజేపీ ప్రభుత్వం హిందు మతంలోని బీసీల గణన చేయలేదన్నారు. సుప్రీమ్ కోర్టు ఇచ్చిన 50 శాతం రిజర్వేషన్ సీలింగ్ గుర్తు చేస్తూ రాజకీయ పార్టీలు దాటవేస్తూ వచ్చాయని తెలిపారు. అగ్రకులాల వారికి ఈడబ్ల్యూఎస్ కింద 10 శాతం రిజర్వేషన్ ఏ ప్రాతిపదకన చేశారో చెప్పాలన్నారు. అగ్రకులాలు తమ ఆధిపత్య ప్రభుత్వాలు తమ వర్గాలకు మాత్రమే సకల రంగాల్లో సంపద, రిజర్వేషన్‌లు, చట్ట సభలో సీట్లను తమ ఇష్టానుసారంగా కొల్లగొడు తున్నారన్నారు. ఇప్పటికైనా బీసీలు ఏకమై రిజర్వేషన్‌లను సాధించుకోవాలని సూచించారు. ఇందుకోసం గ్రామ, మండల, నియోజకవర్గం బీసీ ఐక్య కమిటీలు



ఏర్పటి సాధించుకోవాలన్నారు.అనంతరం అడ్‌హక్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా మహదేవుని జగదీష్, కోకన్వీనర్ గిరగాని సాంబయ్య, సిలువేరు కొమ్మాలు, ఓర్సు సాంబయ్య, రామగిరి రవికుమార్, గొలనకొండ రవి, బైరి రంగయ్య, ఆకారపు మోహన్, సిరిమల్లె నరేందర్, చలం, కే.రమణాచారి, సంగెపు ఎల్లేశంను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో అడ్డగట్ల యువరాజు, కొమ్మాల వెంకన్న, కే.అరుణ, సీహెచ్.స్వప్న, జీ.పద్మ, ఎం.శ్రీలత పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధిపై ముందస్తు చర్యలు చేపట్టాలి

మున్సిపల్ సమీక్షలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధిపై ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి అన్నారు. గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి జిల్లా అదుపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి అభివృద్ధి పలికే ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే వేసవి కాలానికి ప్రజల అవసరానికి తగ్గట్లు చర్యలు చేపట్టాలన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్ను, నల్ల పన్ను నీటి సరఫరా, పలు శాఖలతో అధికారుల సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించారు. రాబోయే వేసవి కాలంలో పట్టణ ప్రజలకు ఎలాంటి మంచి నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి. సుధీర్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్,మిషన్ భగీరథ ఇంజనీర్, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు



గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ

వర్ధన్నపేట గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ సంధ్యారాణి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినులను మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లను అందచేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మునిసిపాలిటి కమిషనర్ సుధీర్‌కుమార్, ఎంపీడీవో వెంకటరమణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

218మందికి ఉచితంగా వైద్య పరీక్షలు

నవతెలంగాణ-వరంగల్

ఎంజీఎం.డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వేన్షన్ సెంటర్‌లో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించినామని వరంగల్ జిల్లా డీఎంఅండ్హెచ్ఓ. డాక్టర్.సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలలో వచ్చు గుండె సంబంధిత వ్యాధులను డిస్టిక్ ఎర్లీ ఇంట ర్వెన్షన్ సెంటర్ ద్వారా ముందుగానే గుర్తించి వారికి సంబంధించిన గుండె పరీక్షలు, ఆపరేషన్ గాని, మేల్కొని చేయించినచో వారి భవిష్యత్తులో మంచి బాటలు వేసిన వారమవుతామని తెలిపారు. హైదరాబాద్ అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారి ఆధ్వర్యంలో డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్లో గుండె వైద్య శిబిరం నిర్వహించారు. చిన్న పిల్లలు వయసు సుమారు పుట్టిన పిల్లల నుంచి 18సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ గుండె వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి 218 మంది పిల్లలకు గుండె సంబంధిత వ్యాధులకు వైద్యులు పరీక్షలు చేశారు.వారికి హైదరాబాదులోని అపోలో హాస్పిటల్ నందు ఆపరేషన్లు త్వరలో నిర్వహిస్తామని తెలిపారు.

అర్ధాంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులు

- నాసిరకంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు

- కల్వర్టు కోసం తీసిన గుంతలతో ప్రజల ఇబ్బందులు

- పట్టించుకోని పాలకులు, అధికారులు


నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని సుందరయ్య నగర్‌లో చేపట్టిన సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులలో ఏమాత్రం నాణ్యత పాటించకపోవడంతో రోడ్డు వేసి నెలరోజులు కూడా గడవకుండానే పాడైపోయాయి. అంతేకాకుండా రోడ్డు మధ్యలో కల్వర్టు నిర్మాణం కోసం తీసిన గుంతల వలన ప్రజలు, వాహనదారులు బాటసారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కొంతమంది ప్రమాద బారిన పడిన ఘటనలు ఉన్నాయి. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్న ఇప్పటికీ పూర్తి చేయకపోవడంతో సుందరయ్యనగర్ కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాల కోసం ఉన్న రోడ్లను తవ్వి వదిలివేయడంతో డ్రైనేజీ నీరు మొత్తం రోడ్లపై పారుతుంది. సీసీ రోడ్డును అరాకొరగా నిర్మించిన కాంట్రాక్టర్ దాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, రోడ్డు



వేసిన నాటి నుండి ఒక్కరోజు కూడా నీరు పోయక పోవడంతో వేసిన సిసి రోడ్డు పాడై దుబ్బగా మారిందని స్థానికులు తెలుపుతున్నారు. తాము ఇబ్బందులు పడుతున్న స్థానిక నాయకులుగానీ, అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేసి తమ ఇబ్బందులు తొలగించాలని వేడుకుంటున్నారు.

రోడ్డుపై నడవలేక పోతున్నాం



నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంతో రోడ్డుపై నడవలేకపోతున్నాం. అంతేకాకుండా రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనుల కోసం ఉన్న రోడ్డును త్రవ్వడం వల్ల డ్రైనేజీ నీరు మొత్తం రోడ్లపైకి వచ్చి దుర్వాసన వస్తుంది. రోడ్డు నిర్మాణ పనులు నెలలు గడుస్తున్న ఇప్పటికీ పూర్తి చేయలేదు. ఎవరిని అడగాలో తెలియడం లేదు. వేసిన రోడ్డుకు నీరు పోయేలేదు. బోరు ఉన్నవాళ్లు వాళ్ల ఇంటి ముందు రోడ్డుకు నీళ్లు పోస్తున్నారు.

బలబద్ర రాధ, స్థానికురాలు

తీసిన గుంతలతో ప్రమాదాలు



సుందరయ్య నగర్‌లో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులలో భాగంగా కల్వర్టు నిర్మాణం కోసం తీసిన గుంతల వల్ల రాత్రిపూట వచ్చే వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కల్వర్టు నిర్మాణం కోసం గుంతలు తవ్వి నెలలు గడుస్తున్న ఇప్పటికీ పూర్తి చేయలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి నిర్మాణ పనులను పూర్తి చేయాలి.

పోరండ్ల నరసింహస్వామి, స్థానికుడు



ఎమ్మెల్యే నాగరాజును కలిసిన ఏఎంసి నూతన డైరెక్టర్

నవతెలంగాణ-పర్వతగిరి

హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్‌గా నియమితులైన గొడుగు భిక్షపతి గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నూతన డైరెక్టర్ గొడుగు భిక్షపతిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షుడు హైమద్ పాషా, కాంగ్రెస్ నాయకులు గొడుగు రమేష్, సాయి, యూత్ నాయకులు బొక్కల ప్రమోద్‌తో నాయకులు, పాల్గొన్నారు.



అఘోరీని చూసేందుకు ఎగబడిన గ్రామస్తులు

నవతెలంగాణ-గీసుగొండ

వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కొమ్మల గ్రామంలో అఘోరి ప్రత్యక్షం అవడంతో గ్రామస్థులు భారీ ఎత్తున వచ్చి చూస్తుండగా నన్ను అడ్డుకొవ్వద్దు నేను కూడా మనిషినే నా పని నేను చేసుకొనివ్వండీ అని లేడీ అఘోరీ కొమ్మల గ్రామస్థులతో కోరింది. ఓ స్థానికుడు 144సంవత్సరాలకు ఒకసారి జరిగే కుంభమెలకు వెళ్లకుండా ఇక్కడేం చేస్తున్నావ్...అని అడగగా నా ఇష్టం వెళ్తా.. వెళ్లను, నేను వెళ్లింది నీకు తెలుసా అని సమాధానం చెప్పింది. అతనిపై కర్రతో దాడికి ప్రయత్నం చెయ్యగా ప్రజలు నిలువరించారు. ఆపరమ శివుడు అస్సీసులు మీ గ్రామం పై వుంటాయని అక్కడి నుండి వెళ్లారు.



పాఠశాలకు ప్యూరిఫయర్ వితరణ

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని శాయంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు ఐడిబిఐ బ్యాంక్ యజమాన్యం వాటర్ ప్యూరిఫైయర్ అందజేశారు. ఈసందర్భంగా హెచ్ఎం సంపత్‌రావు మాట్లాడుతూ ఐడిబిఐ బ్యాంక్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. శాయంపేట వాసి దాడి శివ సాయంతో సాధ్యం అయిందన్నారు. అనంతరం ఐడిబిఐ బ్యాంక్ సిబ్బందిని శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ డిజీఎం రాహుల్,ఆర్ ఎం పవన్, శాయంపేట ఎంపిపిఎస్ హెడ్ మాస్టర్ రాజేశ్వరి,కార్యదర్శి రవికుమార్, కారోబార్ కనకచారి, సిబ్బంది పాల్గొన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట గ్రామంలో బుధవారం అర్ధరాత్రి అదుపుతప్పి పోలాల్లోకి దూసుకెళ్లి కారు బోల్తాపడిన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగుచూసింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... నెక్కొండనుండి కేసముద్రం వైపు వెలుతున్న కారు అర్ధరాత్రి సమయంలో అదుపుతప్పి చెరువు కట్ట మూలమలుపు వద్ద పోలాల్లోకి దూసుకెళ్లి బోల్తాపడినట్లు గుర్తించామన్నారు. బోల్తాపడిన కారులో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారని, ప్రమాదంలో ప్రయాణికులు ప్రాణాపాయం నుండి బయటపడ్డారన్నారు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పోలీస్ శాఖ ప్రతిష్టతను పెంపొందించాలి

పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ పూజ

నవతెలంగాణ-వరంగల్

పోలీస్ శాఖ ప్రతిష్టతను పెంపొందించాలని పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ పూజ అన్నారు. పోలీసు శిక్షణ కళాశాల వరంగల్ జిల్లా మామునూర్ క్యాంప్‌లో గురువారం 254 మంది పీసీ టూ హెచ్ సి(ఎఆర్)2 వారాల శిక్షణకు, హెచ్‌టూ ఏఎస్ ఐ(ఏఆర్)225 మంది, శిక్షణను, ప్రిన్సిపల్ పూజ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో, డీఎస్పీ రమేష్, వేంక టేశ్వర రావు, పాండు నాయక్, భిక్షపతి, ఆర్ఐ చంద్రశేఖర్, నవీన్, కాశిరామ్, మహేష్ పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఇల్లంద గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మల్లెపాక శివ కుటుంబాన్ని వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ ఆర్థిక సహాయం అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన శివ(29) ఖమ్మంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భానుప్రసాద్ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారిని ఓదార్చారు. మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తూల్ల రవి,ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య,యూత్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలి



నవతెలంగాణ-పాలకుర్తి

గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థినిలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడే విద్యార్థుల తల్లిదండ్రులకు, గురువులకు సార్ధకత ఉంటుందని గూడూరు గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్ అన్నారు. గురువారం గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువజన శాఖ అధికారి చింతా అన్వేష్, సూపరిండెండెంట్ బానోతు దేవి లల్ ఆదేశాల మేరకు విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న తో కలిసి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సాధించడంలో గాంధీజీ అగ్రగన్యుడని అన్నారు. గాంధీజీ స్ఫూర్తితో విద్యార్థిని విద్యార్థులు విద్యలో రాణించాలన్నారు. దేశ ప్రజలను అహింసా మార్గాన్ని ఎంచుకొని ఏకతాటిపై నడిపించిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల పిఈటి మాచర్ల సుస్మిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు జీవో 31 ప్రకారం ప్రాథమిక సౌకర్యాలు

జిల్లా రెవెన్యూ అధికారి వైవీ.గణేష్



నవతెలంగాణ-సుబేదారి

దివ్యాంగులకు జీవో 31 ప్రకారం ప్రాథమిక సౌకర్యాలు అని జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ అన్నారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు కల్పించబడిన 2016 చట్టంపై అవగాహన కల్పించేందుకు ప్రతి కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం కోసం కషి చేయడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్ అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో స్త్రీ, శిశు, వయోవద్ధులు, వికలాంగుల శాఖ, వైద్య ఆరోగ్య విద్యా, రెవెన్యూ శాఖల అధికారులతో దివ్యాంగుల హక్కుల పరిక్షణకు చేపట్టిన చర్యలపై అజెండా వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పూర్తిచేయడం జరుగుతుందని, వికలాంగుల సంఘం కోరిన విషయాలను పై అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. జీవో31 ప్రకారం ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు, 60 శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులు ఎన్నిక వీధుల నుండి మినహాయింపుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖలో ఉపాధ్యాయ బదిలీలలో నిబంధనల మేరకు సదరం సర్టిఫికెట్ల ఆధారంగా ప్రాధాన్యత కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమేష్ రాథోడ్, డి డబ్ల్యు ఓ జయంతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజేష్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన నాసం రాజేష్ ఉస్మానియా యూనివర్సిటీలో కెమిస్ట్రీ పూర్తి చేసి పిహెచ్‌డీ పట్టా పొందిన రాజేష్‌ను విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని గూడూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, లైన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య లు అన్నారు. గురువారం మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో రాజేష్ ను గ్రామస్తులతోపాటు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. గూడూరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన రాజేష్ ఉన్నత చదువులు చదివి పిహెచ్డి పట్టా పొందడం గూడూరు ఉన్నత పాఠశాలకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజుమ్ ఫాతిమా, రమేష్ బాబు, దయాకర్ రెడ్డి, చంద్రమోహన్, మధుకర్,రవీందర్, యాకయ్య, శ్రీనివాసరావు, శ్రీనివాస్, నజీమా, రోజా రాణి, సులోచన, పద్మ పాల్గొన్నారు.

నేటి తరాలకు గాంధీ స్ఫూర్తిదాయకం



నవతెలంగాణ-పాలకుర్తి

అహింస మార్గాన్ని ఎంచుకొని భారత స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొన్న మహాత్మా గాంధీ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అమ్లాట్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ ఆవరణలో గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గెలగాని కుమారస్వామి గౌడ్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ తో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి దేశానికి స్వాతంత్రం సాధించేందుకు ఉద్యమించిన నాయకులలో గాంధీజీ అగ్రగన్యుడని కొనియాడారు. మహాత్ముడిగా, జాతిపితగా గాంధీజీని దేశ ప్రజలు గౌరవిస్తారు అన్నారు.

గాంధీ నమ్మే సిద్ధాంతమని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం గాంధీజీ ఆయుధమని తెలిపారు. అదే స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్,పాలకుర్తి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నలమాస రమేష్ గౌడ్, పెనుగొండ రమేష్, మండల నాయకులు ఎండి సలీం, శైలేంద్ర సంపత్ యాదవ్, మామిండ్ల నరేందర్, కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, గాదపాక ఎల్లయ్య, అనుబంధ సంఘాల అధ్యక్షులు అధ్యక్షులు గాదెపాక భాస్కర్, బైకానీ ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కౌమారదశ నుండే విలువలతో కూడిన విద్యనందించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-ధర్మసాగర్

పాఠశాల విద్యార్థులకు కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా కుటుంబ సభ్యుల మధ్య అనుసంధానం పెరిగి కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావణ్య అన్నారు. సంస్కార వికాస శిక్షణ, పేరెంట్స్ అండ్ గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవ సందర్భం గా గురువారం ఓరుగల్లు గ్రామర్ ప్లాటినం కౌన్సిల్ విద్యారణ్యపురి వారిచే మండలంలోని పెద్దపెండ్యాలలో జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు, సజనాత్మక విద్యను అభ్యసించడం ద్వారా సజనాత్మక శక్తి పెంపొందించడం జరుగుతుందని అన్నారు. కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్య సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, వయోవృద్ధుల సంరక్షణ విద్యార్థులను, సన్మార్గంలో ప్రేరేపించడం ద్వారా కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తద్వారావారికి మానసికఉల్లాసంతో పాటు దేహ దారుఢ్యం పెంపొందుతుందన్నారు. తరచూ తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం ద్వారా కుటుంబ వ్యవస్థ వల్ల ప్రయోజనాలు తెలియజేయడం, విద్యార్థుల మనోభావాలను అర్థం చేసుకొని వారికి అర్థమయ్యే రీతిలో తెలియచేయడం జరుగుతుందని పిల్లలు ఆనెలలో చేసిన మంచి పనులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఎంతైనా అవసరమన్నారు. విద్యార్థుల మనోభా వాలను ఉపాధ్యాయులకు తెలియజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గత సంవత్సరం ఎస్ఎస్‌సి విద్యార్థులు మంచి మార్కులతో 100శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, అదేవిధంగా ఈ సంవత్సరం విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతో పాటు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వారి అభీష్టం మేరకు ఆయా రంగాల్లో శిక్షణ పొంది ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, నోట్‌బుక్స్ జిల్లా కలెక్టర్ అందజేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న బోజనంను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి వాసంతి, జిల్లా వెల్ఫేర్ అధికారి జయంతి, సీఎంవో సుదర్శన్ రెడ్డి, ఎన్జీవో రామదాస్, కే. దామోదర్, యుగంధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ లో గురువారం రోటరీ క్లబ్ అఫ్ హనంకొండ,హెల్త్ ప్లస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఉచిత క్యాంప్ నిర్వహించడం జరిగినది రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ షారు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరైన పోషకాహారం తీసుకోకపోవడం, పని ఒత్తిడి, ఆలసట, మానసిక సమస్యల కారణంగా మహిళలను ఇటీవల కాలంలో అనేక ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయని, ప్రధానంగా గైనిక్ సమస్యలతో ఎక్కువ మంది బాధపడుతున్నారు. స్త్రీలలో వచ్చే గైనిక్ సమస్య లు బట్టి టెస్టులు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి గైనకాలజిస్ట్ డాక్టర్ అమితాఅల్గోజు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పంచడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా జనవరి మాసాన్ని గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అవగాహన మాసంగా నిర్వహిస్తున్నారన్నారు. మహిళల్లో క్యాన్సర్ అనగానే ముందుగా గుర్తొచ్చేది రొమ్ము క్యాన్సరే. ఆ తర్వాత సర్వైకల్ క్యాన్సర్ నిజానికి, గర్భాశయ క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్‌గా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. ఇక మన దేశంలో అత్యధికంగా వెలుగు చూస్తోన్న క్యాన్సర్‌లలో సర్వైకల్ క్యాన్సర్ రెండో స్థానంలో ఉంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వచ్చే ఈ క్యాన్సర్ 15 నుంచి 44 ఏళ్ల మహిళల్లో అధికంగా కనిపిస్తోందని అన్నారు. ఈ వైరస్‌ను గుర్తించి నివారించకపోతే ఇది గర్భాశయ క్యాన్సర్‌కు దారి తీస్తుంది. అదేసరైన సమయంలో దీన్ని గుర్తిస్తే గర్భాశయ క్యాన్సర్‌ను సులభంగా నివారించవచ్చునని మహిళలందరికీ అవగాహన కల్పించడం జరిగినదని, మహిళలందరికీ ఉచితముగా టెస్టులు చేయించి మందులు ఇవ్వడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమానికి స్వామి, సదానందనం రోటరీ క్లబ్ సభ్యులు మాదాల సతీష్, చారి, వేణు, కుమార్, కార్తీక్, సతీష్, ఆర్ పి లు విజయ లక్ష్మి, జ్యోతి,శ్రీలత, శతి, తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్నవారికి అందుబాటులో ఉంటా

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఆరోగ్యపరమైన సమస్యలతో బాధపడేవారికి ఎమ్మెల్యేగా నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన మేడారపు సత్యనారాయణ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న క్రమంలో మెరుగైన చికిత్స కోసం స్థానిక నాయకులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్ చొరవతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి దష్టికి తీసుకెళ్లగా, సీఎం సహాయనిధి ద్వారా రూ. 2లక్షల 25వేల విలువైన ఎల్ఓసి బాధితుడి కుమారుడు గణేష్ కు ఎమ్మెల్యే అందజేశారు. నియోజక వర్గ ప్రజలకు ఏఆపదవచ్చినా తనను సంప్రదించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో గాంధీ వర్ధంతి



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర పోరాటానికి గాంధీ అనుసరించిన మార్గాలు నేడు యువత అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.